RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 190 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శుక్రవారం 11, నవంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## గవర్నర్ తమిళసైకి మరోమారు అవమానం

**కొమురవెల్లి పర్యటనలో కానరాని అధికారులు**

**ప్రొటోకాల్ పాటించని కలెక్టర్,ఎస్పీ**



**సిద్దిపేట,నవంబర్10(ప్రజామంటలు):** రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పర్యటనలో సిద్దిపేట జిల్లా అధికారులు ప్రొటోకాల్ పాటించలేదు. కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దర్శనానికి వెళ్లిన గవర్నర్ తమిళిసై పర్యటనలో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఎక్కడా

# బీజేపీ నాయకులకు భయమెందుకు..?

**ఎమ్మెల్యేల కొనుగోళ్లలో అడ్డంగా దొరికిన బిజెపి**

**కుడితిలో పడ్డ ఎలుకలా గిల్లుకుంటున్న నేతలు**

**తప్పులు కప్పిపుచ్చుకునేందుకే బండి ప్రమాణం**

**సిట్ విచారణపై అభ్యంతరాలు ఎందుకు చెబుతున్నారు**

**బిజెపి నేతల తీరుపై మంత్రులు హరీష్, నిరంజన్‌ల ధ్వజం**

**హైదరాబాద్,నవంబర్10(ప్రజామంటలు):** ఎమ్మెల్యేల కొనుగోళ్లలో బీజేపీ పట్టపగలే పట్టుబడిందని,దేశమంతా దీనిని కళ్లారా చూశారని మంత్రి హరీష్ రావు ఆరోపించారు. బీజేపీ నేతలు సిట్ విచారణ ఆపాలని కోర్టుకు వెళ్లడం సిగ్గుచేటన్నారు. ఈ కేసులో పట్టుబడిన వాళ్లతో తమకు సంబంధం లేదన్న బీజేపీ.. కోర్టులకు ఎందుకు వెళ్తుందని ప్రశ్నించారు. తెలంగాణలో ఆ పార్టీ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారిందని విమర్శించారు. బీజేపీ కుట్రలు బట్టబయలవుతాయనే విచారణ ఆపేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర బీజేపీ నాయకులపై మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు అంశం తమకు సంబంధం లేదని చెబుతున్న తెలంగాణ బీజేపీ నాయకులు.. సిట్ ఏర్పాటు చేస్తే ఎందుకు భయపడుతున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రగతి భవన్‌లో మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. మ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో పట్టపగలు దొరికిపోయనటువంటి బీజేపీ దొంగల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకల మారిపోయింది. గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్న ట్లుంది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి వచ్చిన మఠాధిపతులు, స్వామిజీలు మాకు తెలియదని బుకాయించారు. మారు వేషాల్లో వచ్చిన మఠాధిపతులు, స్వామిజీలు తమకు తెల్వనే తెల్వదని బీజేపీ నాయకులు చెప్పారు. ప్రభుత్వం వారిని అరెస్టు చేసి, జైలుకు పంపిన తర్వాత బీజేపీ నాయకుల గొంతుల్లో పచ్చి వెలక్కాయ పడ్డంత పనైంది. పార్టీ అధ్యక్షుడేమో తడి బట్టలతో ప్రమాణం చేస్తానని అంటాడు. ఈ కేసును విచారణ చేయొద్దని బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి అంటాడు. ఈ కేసు విచారణ ఆపండి. ఢిల్లీకి మిగతా... 2లో



## నేడు విశాఖకు మోడీ



- ఎపిలో ప్రధాని రెండ్రోజుల పర్యటన
- రాత్రికి విశాఖలోనే బస..స్వాగతించనున్న సిఎం జగన్
- శనివారం పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు
- భారీగా ఏర్పాట్లు చేసిన ఎపి ప్రభుత్వం
- మధ్యాహ్నం రామగుండం చేరిక

**విశాఖపట్టణం,నవంబర్10 (ప్రజామంటలు):** ప్రధాని నరేంద్ర మోడీ రెండురోజుల పర్యటనకు నేడు విశాఖ పట్టణం రానున్నారు. శుక్రవారం రాత్రికి విశాఖ చేరుకోనున్న ప్రధాని మోడీ నావెల్ బేస్‌లో బస చేస్తారు. శనివారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రధానికి స్వాగతం పలికేందకు సిఎం జగన్ కూడా విశాఖ రానున్నారు. ఇక్కడ ఏర్పాట్లను ఎంపి విజయసాయితో పాటు, మంత్రులు పర్యవేక్షించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏడు ప్రాజెక్టుల్లో రూ.10,500 కోట్ల విలువ పనులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ నెల 11, 12ల్లో నాలుగు రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటించనున్నారు. ఈ మేరకు ప్రధాన మంత్రి కార్యాలయం కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రధాని మోడీ పర్యటనకు సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేసింది. 11న ఉదయం 9:45 గంటలకు బెంగళూరులోని కర్ణాటక అసెంబ్లీ లో సన్యాసి కవి కనక దాసు, మహర్షి వాల్మీకి విగ్రహాలకు ప్రధాని పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు బెంగళూరులో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3:30 గంటలకు తమిళనాడులోని దిండిగల్‌లో గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవ వేడుకలకు ప్రధాని హాజరవుతారు. రాత్రికి విశ్శాఖ చేరుకుని 12న ఉదయం మిగతా... 2లో



## లెఫ్టినెంట్ గవర్నర్ అరుణామిల్లర్‌కు కెటిఆర్ అభినందనలు

- భారత్‌కు గర్వకారణమని ట్వీట్

**హైదరాబాద్,నవంబర్10(ప్రజామంటలు):** అమెరికా మధ్యంతర ఎన్నికల్లో హైదరాబాద్‌కు చెందిన అరుణా మిల్లర్ మేరీల్యాండ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎంపికై చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అరుణా మిల్లర్‌కు రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కంగ్రాట్స్ చెబుతూ ట్వీట్ చేశారు. హైదరాబాద్‌లో పుట్టి, అమెరికాలో గొప్ప స్థాయికి ఎదగడాన్ని కేటీఆర్ ప్రశంసించారు. భారత సంతతికి చెందిన మిగతా... 2లో



## ప్రధాని పర్యటనపై కెసిఆర్‌కు ఆహ్వానం

- ఎరువుల ఫ్యాక్టరీతో రైతులకు తీరనున్న యూరియా కొరత
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ,నవంబర్10(ప్రజామంటలు):** ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన గురించి ముందుగానే తెలంగాణ సీఎంకు ఆహ్వాన లేఖ పంపామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ పర్యటనకు సంబంధించి స్వయంగా కేంద్రమంత్రి లేఖ రాశారని వెల్లడించారు. రామగుండం ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు వచ్చిన మిగతా... 2లో



## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మరో కుదుపు

- అప్రూవర్ దినేశ్ అరోరా స్టేట్‌మెంట్‌తో మరిన్ని అరెస్ట్‌లు
- అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి, వినయ్‌బాబు అరెస్ట్

**న్యూఢిల్లీ,నవంబర్10(ప్రజామంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో వరుసగా తెలుగువాళ్లు అరెస్ట్ అవుతుండడం సంచలనంగా మారింది. లిక్కర్‌స్కామ్‌పై దర్యాప్తు చేస్తున్న ఈడీ, సీబీఐ దూకుడుగానే ముందుకు వెళ్తున్నాయి. ఇప్పటికే లిక్కర్ కేసులో సమీర్ మహేంద్రు, అభిషేక్‌రావు, విజయ్ నాయర్, దినేశ్ అరోరాను అరెస్టు చేశారు. అప్రూవర్ దినేశ్ అరోరా మిగతా... 2లో

## మునుగోడు ఓటమితేనే ఈడి,ఐటి దాడులు

- బిసిలను టార్గెట్ చేసిన కేంద్రం
- బిజెపి తీరుపై మండిపడ్డ టిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్,నవంబర్10(ప్రజామంటలు):** మంత్రి గంగుల కమలాకర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్రపై ఈడీ, ఐటీదాడులు దుర్మార్గమని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, జాజుల సురేందర్‌తో కలిసి టీఆర్ఎస్ మిగతా... 2లో



## ఎలాంటి నోటీసు అందలేదు

- ఇడి విచారణకు హాజరు కమ్మంటే వెళతా
- సోదాలు చేస్తానంటే ఇంటి తాళాలు నేనే ఇప్పించా
- ఈడీ, ఐటీ సోదాలపై మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్,నవంబర్10 (ప్రజామంటలు):** ఇడి విచారణకు హాజరు కావాలని తనకు నోటీసులు అందాయంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఈడీ, ఐటీ సోదాలపై మంత్రి గంగుల కమలాకర్ మరోసారి స్పందించారు. దర్యాప్తునకు సహకరించేందుకే తాను వెంటనే దుబాయ్ నుంచి బయలుదేరి వచ్చానన్నారు. తనకు ఇప్పటి వరకు ఎలాంటి నోటీసు అందలేదని స్పష్టం చేశారు. ఒకవేళ దర్యాప్తు అధికారులు ఏ డాక్యుమెంట్ అడిగినా ఇచ్చేందుకు సిద్ధమేనన్నారు. కరీంనగర్ మిగతా... 2లో





## ఎమ్మెల్యేగా కూసుకుంట ప్రమాణం

- ప్రమాణం చేయించిన స్పీకర్ పోచారం

**హైదరాబాద్,నవంబర్10(ప్రజామంటలు):** మునుగోడు ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేశారు. శాసనసభలోని తన చాంబర్‌లో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయనతో ప్రమాణం చేయించారు. ఈనెల 3న జరిగిన మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్ధిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా మిగతా... 2లో



## కేసీఆర్ వెంటే తుమ్మల పార్టీ మార్పు లేదు...

**వాజేడు ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి తుమ్మల**

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 10 (ప్రజా మంటలు ప్రతినిధి):** కేసీఆర్ నాయకత్వంలో మనం పని చేయాల్సిన అవసరం ఉందని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అనుచరులకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. గురువారం ములుగు జిల్లా వాజేడు లో ఏర్పాటు చేసిన ఆత్మీయ అవలోకన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశాంగించారు. ఆయన ప్రసంగం ఆద్యంతం ఉద్వేగంగా సాగింది. రాజకీయాల్లో ఒడి దుడుగులు సహజం, రాబోయేవి మన రోజులే, ఎవరు అధైర్య పడొద్దు, ఆందోళన చెందవద్దని తన అభిమానులు, అనుయాయులకు హితవు పలికారు. తన అనుచరులు తన వెంట ఉంటే కొండలను కూడా పిండి చేస్తానన్నారు. ఇది కేవలం యాధృచ్ఛికంగా జరిగిన కార్యక్రమన్నారు.

ఈనో ఊహించుకొన్న వారికి తుమ్మల ఝలక్ ఇచ్చారు. మాపార్టీలోకి వస్తున్నారు అంటే మా పార్టీలోకి అని ఆశగా చూస్తున్న వారికి దిమ్మతిరిగే జవాబిచ్చారు. కానీ ఈ ఊపు ఆయనలో ఎన్నాళు ఉంటుందనేది కూడా అనుమానమే అంటున్నారు పరిశీలకులు. వచ్చే ఎన్నికల్లో ఈయన కోరే నియోజక వర్గం కమ్యూనిస్టుల ఖాతాలోకి పోతే, ఈయనను ఎక్కడ నుండి పోటీ చేయిస్తారో కెసిఆర్ నిర్ణయించాలి. ఒక వేల టిక్కట్టు రాకుంటే, ఈయన ఎదురు మిగతా... 2లో

## బడుగు బలహీనవర్గాల పార్టీ టీడీపీ

- హైదరాబాద్ అభివృద్ధికి తీవ్రంగా కృషి
- కాసాని ప్రమాణోత్సవంలో చంద్రబాబు

**హైదరాబాద్,నవంబర్10(ప్రజామంటలు):** బడుగు బలహీన వర్గాల పార్టీ టీడీపీ అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తెలిపారు. పార్టీకి వెన్నెముక బీసిలేనన్న బాబు.. ఏపిలో, తెలంగాణలో పార్టీ అధ్యక్షులుగా బీసి నాయకులు ఉండటమే అందుకు నిదర్శనమన్నారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షునిగా కాసాని జ్ఞానేశ్వర్ ప్రమాణ స్వీకారం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రబాబు నాయుడు ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. 74 కులాలను ఏకతాటిపైకి తెచ్చి బడుగులకు ఎనలేని సేవలందించిన కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో తెలంగాణలో టీడీపీకి



పూర్వవైభవం వస్తుందని చంద్రబాబు ఆకాంక్షించారు. టీడీపీ పుట్టిందే తెలంగాణ గడ్డ మీద అన్న చంద్రబాబు.. హైదరాబాద్ నడిబొడ్డున పార్టీ ఏర్పాటును మిగతా... 2లో


## పోలీస్ కస్టడీకి ఫామ్‌హౌజ్ నిందితులు

**చర్లపల్లి జైలు నుంచి పోలీస్ కస్టడీకి అనుమతి**

**హైదరాబాద్,నవంబర్10(ప్రజామంటలు):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నిందితులను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. హైదరాబాద్ చంచల్‌గూడ జైలులో ఉన్న ముగ్గురు నిందితులను రెండు రోజుల పోలీస్ కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో గురువారం ఉదయం చంచల్‌గూడ జైలుకు చేరుకున్న మొయినాబాద్ పోలీసులు.. నిందితులు నందకుమార్, రామచంద్ర భారతి, సింహయాజి స్వామిలను తమ కస్టడీలోకి తీసుకున్నారు. అటునుంచి రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ముగ్గురు నిందితులను ప్రత్యేక మిగతా... 2లో



## ప్రజానాడి



## లెఫ్టినెంట్ గవర్నర్ అరుణామిల్లర్‌కు
# కెటిఆర్ అభినందనలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తి అమెరికాలో లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికవడం చరిత్రలో ఇదే తొలిసారి. ఈ ఎన్నికల్లో అధికార డెమొక్రటిక్ పార్టీ తరఫున మేరీల్యాండ్ గవర్నర్, లెఫ్టినెంట్ గవర్నర్ పదవులకు పోటీచేసిన వెస్ మూర్, అరుణా మిల్లర్.. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులపై సునాయాసంగా విజయం సాధించారు. అక్కడ గవర్నర్ తర్వాత అత్యున్నత హోదా లెఫ్టినెంట్ గవర్నర్‌దే. ఒకవేళ గవర్నర్ సరైన రీతిలో విధులు నిర్వర్తించలేకపోతే ఆ బాధ్యతలను లెఫ్టినెంట్ గవర్నర్‌కు అప్పగిస్తారు. ప్రస్తుతం 58వ పడిలో ఉన్న అరుణా మిల్లర్ హైదరాబాద్‌లో జన్మించారు. అరుణకు ఏడేండ్ల వయసున్నప్పుడు (1972లో) ఆమె కుటుంబం అమెరికాకు వలసవెళ్లి అక్కడే స్థిరపడింది. మేరీల్యాండ్‌లో అరుణకు విస్తృత ప్రజాదరణ ఉన్నది. ఆమెకు మద్దతుగా అమెరికా అధ్యక్షుడు బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మేరీల్యాండ్‌లో విస్తృత ప్రచారం చేయడంతోపాటు పలువురు రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు సైతం అరుణకు అనుకూలంగా పనిచేయడంతో సునాయాసంగా విజయం సాధించినట్టు తెలుస్తున్నది.

## ప్రధాని పర్యటనపై
# కెసిఆర్‌కు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం కేసీఆర్.. ప్రారంభోత్సవానికి రావడానికి సాకులు చెబుతున్నారని మండిపడ్డారు. 11, 12వ తేదీల్లో ప్రధాని మోడీ పర్యటన ఉంటుందన్నారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణాతో పాటు ఏపీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మోడీ పాల్గొంటారని వెల్లడించారు. రాష్ట్రంలో జాతీయ రహదారులకు భూమి పూజతో పాటు.. రామగుండం ఎరువుల కర్మాగారం, రైల్వే ప్రాజెక్టలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని తెలిపారు. తెలంగాణలో రూ.9596 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోడీ ప్రారంభించనున్నారని చెప్పారు. రామగుండం ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ వల్ల తెలంగాణలో యూరియా కొరత లేకుండా పోయిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. యూరియా కోసం దేశంలో ఏ రాష్ట్రం కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాల్సిన అవసరం లేదన్నారు. యూరియా తయారీలో దేశం స్వయం సమృద్ధి సాధించే దిశగా సాగుతోందని చెప్పారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్?ను అడ్డుకునేందుకు నీమ్ కోటెడ్ యూరియాను ప్రవేశపెట్టామన్నారు. రామగుండం పరిశ్రమ పునరుద్ధరణ కోసం రూ. 6 వేల 300 కోట్లు కేంద్రం ఖర్చు చేసిందన్నారు. 300 మెగావాట్ల క్యాప్టివ్ పవర్ ఎలాంట్, కార్మికుల కోసం టౌన్ షిప్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 50 కేజీల బస్తా యూరియా తయారీ ఖర్చు 3 వేలు అయితే రైతులకు కేవలం 600 రూపాయలకు మాత్రమే ఇస్తున్నామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేరుతో రామగుండం ఎరువుల పరిశ్రమ ప్రారంభం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకునే పనులు చేసి విఫలం అయ్యిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. పరిశ్రమ నుంచి వెలువడే కాలుష్యం తగ్గించేందుకు ప్రధాని ఆదేశాలతో గ్రీనరీ పెంచే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అనేక రకాలుగా ఏర్పడిన సమస్యలను అధిగమించి గత రెండు మూడు నెలల నుండి ట్రయల్ రన్ చేసి విజయవంతం అయ్యామన్నారు. అటు తెలంగాణ లో 2014 నుండి ఇప్పటి వరకు జాతీయ రహదారులను లక్షా 4 వేల కోట్లతో అభివృద్ధి చేసామని కిషన్ రెడ్డి తెలిపారు. రీజినల్ రింగు రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయని...రీజినల్ రింగు రోడ్డు పూర్తయితే..తెలంగాణ ముఖచిత్రమే మారిపోతుందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ ఎంత త్వరగా పూర్తి చేస్తే రింగ్ రోడ్డు పనులు అంత త్వరగా పూర్తవుతాయన్నారు.

# నేడు విశాఖకు మోడీ


(మొదటి పేజీ తరువాయి)

10:30 గంటలకు ప్రధాని మోడీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో బహుళ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3:30 గంటలకు తెలంగాణాలోని రామగుండంలో ఉన్న ఆర్‌ఎఫ్‌సిఎల్ ఎ÷-లాంట్‌ను ప్రధాని సందర్శిస్తారు. ఆ తరువాత సాయంత్రం 4:15 గంటలకు రామగుండం వద్ద బహుళ ప్రాజెక్టులకు ప్రధాని మోడీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు. రాష్ట్రంలో రూ.3,750 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించనున్న ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ రారుపూర్-విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్‌లో ఏపి విభాగానికి ఆయన శంకుస్థాపన చేస్తారు. విశాఖపట్నంలోని కాన్వెంట్ జంక్షన్ నుండి షీలా నగర్ జంక్షన్ వరకు ప్రత్యేక పోర్ట్ రోడ్డుకు కూడా ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు. శ్రీకాకుళం-గజపతి కారిడార్‌లో భాగంగా రూ.200 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఎన్‌హెచ్-326ఎలోని నరసన్నపేట నుండి పాతపట్నం సెక్షన్‌ను కూడా ఆయన జాతికి అంకితం చేస్తారు. ఒఎన్‌జిసి యు-ఫీల్డ్ ఆన్‌షోర్ డీప్ వాటర్ బ్లాక్ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేస్తారు. ఇది రూ.2,900 కోట్లకు పైగా వ్యయంతో అభివృద్ధి చేశారు. దాదాపు 6.65 ఎంఎంఎస్‌సిఎండి సామర్థ్యంతో గెయిల్ శ్రీకాకుళం అంగుల్ సహజ వాయువు పైప్‌లైన్ ప్రాజెక్ట్‌కు ఆయన శంకుస్థాపన చేస్తారు. రూ.2,650 కోట్లకు పైగా వ్యయంతో 745 కిలో మీటర్ల పొడవున ఈ పైప్‌లైన్‌ను నిర్మించనున్నారు. నేచురల్ గ్యాస్ గ్రిడ్ (ఎన్‌జిజి)లో భాగంగా ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలోని వివిధ జిల్లాల్లో ఇల్లు, పరిశ్రమలు, వాణిజ్య యూనిట్లు, ఆటోమొబైల్ రంగాలకు సహజ వాయువును సరఫరా చేయడానికి పైప్‌లైన్ కీలకమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు ఈ పైప్‌లైన్ సహజ వాయువును సరఫరా చేస్తుంది. దాదాపు రూ.450 కోట్ల వ్యయంతో చేపట్టనున్న విశాఖపట్నం రైల్వేస్టేషన్ పునరాభివృద్ధికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. పునరాభివృద్ధి చేయబడిన స్టేషన్ రోజుకు 75,000 మంది ప్రయాణీకులను అందిస్తుంది. ఆధునిక సౌకర్యాలను అందించడంతో ప్రయాణీకుల అవసరాలను మెరుగుపరుస్తుంది.

## గవర్నర్ తమిళిసైకి
# మరోమారు అవమానం

(మొదటి పేజీ తరువాయి)

కనిపించలేదు. కొమురవెల్లి ఆలయంలో ఆలయ అధికారులు



మాత్రమే గవర్నర్‌కు స్వాగతం పలికి.. దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ప్రొటోకాల్ అంశంపై మీడియాతో గవర్నర్ మాట్లాడారు. అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడం ఇప్పుడు కొత్తేమి కాదని.. ఇది అందరికీ తెలిసిన విషయమే అని చెప్పారు. గతంలో మేడారం సమ్మక్క, సారలమ్మ దర్శనానికి వెళ్లినప్పుడు కూడా అధికారులు గవర్నర్ పర్యటనలో ప్రొటోకాల్ పాటించలేదు. అంతేకాదు.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలతో వరదలు వచ్చినప్పుడు పర్యటనకు వెళ్లిన సమయంలోనూ ప్రొటోకాల్ పాటించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

## కేసీఆర్ వెంటే తుమ్మల
# పార్టీ మార్పు లేదు...

(మొదటి పేజీ తరువాయి)

చూపులు, నిజాయితికి విలువ లేకుండా పోతుంది. ఈయన లాగే నిజామాబాద్ లో మండవ వెంకటేశ్వర్ రావు పరిస్తితి కూడా అయోమయంగా ఉంది.

తాను ఎవరిని రమ్మనలేదని, ఇంత మంది అనుచరులు ఎందుకు వచ్చారో తెలియదన్నారు. 40ఏళ్లు రాజకీయంగా ఏ విధంగా ఉన్నానో రాబోయే రోజుల్లో కూడా అదే విధంగా ఉంటానని తుమ్మల చెప్పారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ వేల కోట్లు ఇచ్చారని తనకు మంచి అవకాశం ఇచ్చారన్నారు. భద్రాచలం చుట్టు పక్కల జాతీయ రహదారులు వచ్చాయని భవిష్యత్తులో మరిన్ని రహదారులు, రైల్వే కనెక్టివిటీ వస్తున్నదన్నారు.

సత్తుపల్లి రైల్వే జంక్షన్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. కొత్తగూడెం - కొవ్వూరు, సత్తుపల్లి నుండి ఇతర ప్రాంతాలకు రైల్వే సౌకర్యం వస్తుందని, ఒరిస్సాకు లైన్ వస్తుందన్నారు. మనకు మేలు చేసే వ్యక్తులనే మనం ఆదరించాలని, తాత్కాలిక అవసరాల కోసం నిర్ణయాలు తీసుకుంటే ఇబ్బందులు వస్తాయన్నారు.

నీతి, నిజాయితీతో రాజకీయాలు చేస్తా తప్పా నీతిమాలిన రాజకీయాలు చేయనన్నారు. నేను



ఏమి చేయని వారు నాతో ఉన్నారు, నేను అభివృద్ధి చేసిన వారు ఎక్కడెక్కడో ఉన్నారని ఉద్వేగంగా అన్నారు. మళ్ళీ నా రాజకీయ జీవితం మీ చేతుల్లోనే ఉంది. కేసీఆర్‌తోనే నా రాజకీయ జీవితమన్నారు.

# బడుగు బలహీనవర్గాల పార్టీ టీడీపీ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్టీఆర్ ప్రకటించిన విషయం గుర్తుచేశారు. టీడీపీ.. పదవుల కోసం పెట్టిన పార్టీ కాదని.. ఒక సిద్ధాంతం, సమాజం కోసం పెట్టిన పార్టీ అని బాబు తెలిపారు. నీటి కటకట ఉండే తెలంగాణలో అనేక నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి



పెద్దఎత్తున శ్రీకారం చుట్టింది టీడీపీనే అని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ, ఎస్సార్బీసీ ప్రాజెక్టులను అభివృద్ధి చేసింది ఎన్టీఆర్ అయితే.. ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తి పోతల పథకం, దేవాదుల, కల్వకుర్తి, నెటెంపాడు, కోయిల్ సాగర్, భీమా తదితర పథకాలన్నీ తన హయంలో ప్రారంభించినవే అని గుర్తు చేశారు. ఐటీతోనే యువతకు భవిత అని ముందే గ్రహించి తెలంగాణలో వందలాది ఇంజినీరింగ్ కళాశాలు నెలకొల్పి, సైబరాబాద్‌ను, హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని బాబు వివరించారు. ఐటీలో ఆ రోజు తాను నాటిన మొక్క.. ఈరోజు మహావృక్షంగా ఎదిగిందన్నారు. ఆరంకెల జీతాలతో లక్షలాది యువత గొప్ప ఐటీ నిపుణులుగా పనిచేస్తున్నారంటే ఆనాడు జరిగిన అభివృద్దే కారణం అని పేర్కొన్నారు. దేశంలో ఈరోజు తెలంగాణ నెంబర్ వన్ కాగలిగిందంటే దానికి పునాది వేసింది టీడీపీనే. నేనేమీ హైదరాబాద్‌ను నిర్మించలేదు.. అది నిర్మించింది నిజామే.. కానీ సైబరాబాద్ అభివృద్ధి చేసింది, దానికా పేరుపెట్టింది కూడా నేనే. ఆ తర్వాతే హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయి. దేశంలో ఎన్నో నగరాలున్నా ఎక్కడా రాని అవుటర్ రింగ్ రోడ్డు, మెట్రో ఇక్కడకు తీసుకురాగలిగాం. కరోనాలో ప్రజలను కాపాడిన గాంధీ ఆసుపత్రిని కట్టిం దెవరు. నిమ్స్‌ను ఎయిమ్స్ స్థాయిలో అభివృద్ధి చేశాం. గచ్చిబౌలిలో నేను కట్టిన భవనాలనే ఇప్పుడు టిమ్స్‌గా వినియోగిస్తున్నారు. టిడిపి చేసిన అభివృద్ధి వల్లే అద్భుత ఫలితాలు వచ్చాయి. విజన్ 2020 అంటే అప్పట్లో ఎగతాళి చేసిన వాళ్లకు, ఇప్పుడు సైబరాబాద్ చూస్తే తెలుస్తుంది విజన్ అంటే ఏంటో..?' అని చంద్రబాబు వివరించారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మరో కుదుపు

(మొదటి పేజీ తరువాయి)

స్టేట్‌మెంట్‌తో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం కనిపిస్తోంది. రాబిన్ డిస్టిలరీస్ అభిషేక్‌రావుతో ప్రముఖులకు లింక్‌లు బయటపడడంతో ఇటీవలే వరుసగా ఆడిటర్లు సహా మరికొందరి ఇళ్లలో సోదాలు జరిగాయి. తాజాగా అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డిని ఈడీ అదుపులోకి తీసుకుంది. ఢిల్లీ ఎక్సైజ్ కుంభకోణం కేసులో ఇప్పటి వరకు ఐదుగురిని అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు నిందితులను ఈడీ అరెస్ట్ చేయగా, ఇద్దరిని సీబీఐ అరెస్ట్ చేసింది. ఈ కేసులో వినయ్ బాబు అనే వ్యక్తిని ఈడీ అరెస్ట్ చేసింది. శరత్ చంద్రారెడ్డితో పాటు వినయ్‌బాబు అరెస్ట్ చేశారు. వీళ్లిద్దరినీ రిమాండ్‌కు తరలించనున్నారు. సెప్టెంబర్‌లో శరత్‌చంద్రారెడ్డిని ప్రశ్నించారు. అయితే జాతా ఆయనను గురువారం అరెస్టు చేయడంతో మరోమారు కలకలం రేపుతోంది. ఈ కేసులో ఆయన పాత్రపై ఎలాంటి ఆధారాలు దొరికాయి.. విచారణలో కొత్త విషయాలు ఏం వెలుగులోకి వచ్చాయన్నది చూడాలి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఇఆ, అఃఎ అరెస్టు చేసిన వ్యక్తులలో వినయ్ బాబు, సమీర్ మహేంద్రు, అభిషేక్ బోయిన్‌పిల్లై, విజయ్ నాయర్, శరత్ రెడ్డి ఉన్నారు. ఈ కేసులో నిందితుడైన దినేష్ అరోరా కోర్టులో దరఖాస్తు చేయడం ద్వారా ప్రభుత్వ సాక్షిగా మారాలని కోరారు. వీళ్ల కాల్‌డేటా, అకౌంట్స్‌ను కూడా దర్యాప్తు బృందాలు విశ్లేషిస్తున్నాయి. అప్రూవర్‌గా మారిన దినేశ్ అరోరా స్టేట్‌మెంట్‌తో త్వరలో మరిన్ని సంచలనాలు నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న శరత్ చంద్రారెడ్డి ఉండడం.. ఆ కంపెనీ పేరు ఈ లిక్కర్ స్కామ్ కేసులో ఎ5గా ఉండడంతో విచారణ కీలక మలుపు తిరిగినట్టు అయ్యింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో పెనాక శరత్ చంద్రారెడ్డి పేరును ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది సీబిఐ. ఆ పాలసీకి అనుగుణంగా ఈఎండీలు చెల్లించినట్టు శరత్ చంద్రారెడ్డి పై ఆరోపణలు ఉన్నాయి. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో మరో ఇద్దరు తెలుగువారిని అరెస్ట్ చేసింది. హైదరాబాద్‌లోని అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ రెడ్డి, పెర్నోడ్ రికార్డ్ కంపెనీకి చెందిన వినయ్ బాబులను బుధవారం అర్థరాత్రి అదుపులోకి తీసుకున్నట్లు ఇడి తెలిపింది. మధ్యాహ్నం ఒంటిగంటకు స్పెషల్ కోర్టులో నిందితుల్ని హాజరుపరచనున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. స్పెషల్ కోర్టులో కస్టడీ పిటిషన్ వేసినట్లు వివరించారు. వీరిరువురిని మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద అరెస్ట్ చేసినట్లు ఇడి తెలిపింది. వీరిద్దరికి కోట్ల విలువైన లిక్కర్ వ్యాపారాలు ఉన్నాయని, ఢిల్లీ మద్యం పాలసీకి అనుగుణంగా శరత్ రెడ్డి ఇఎండిలు చెల్లించినట్లు తెలిపింది. శరత్ అరబిందో గ్రూపులోని 12 కంపెనీలకు, ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ సంసలోనూ డైరెక్టర్‌గా ఉన్నారు. గతంలో వీరి నివాసాల్లో సోదాలు చేపట్టడంతో పాటు సెప్టెంబర్‌లో రెండుసార్లు విచారించింది. లిక్కర్ తయారీ కంపెనీ ఇండోస్పిరిట్ మానేజింగ్ డైరెక్టర్ సమీర్‌ను ఇదే కేసులో గత సెప్టెంబర్‌లో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# ఎమ్మెల్యేగా కూసుకుంట ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

గెలిచారు. గురువారం అసెంబ్లీలోని శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఛాంబర్‌లో ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధులు, అసెంబ్లీ కార్యదర్శి వీ నరసింహా చార్యులు పాల్గొన్నారు. పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉమ్మడి నల్లగొండ జిల్లా



అనంతరం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి అసెంబ్లీ రూల్స్ బుక్స్, ఐడెంటిటీ కార్డును స్పీకర్ అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, మహమూద్ అలీ, జగదీష్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, పువ్వాడ అజరు కుమార్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు కూడా పాల్గొన్నారు. నెల 3న జరిగిన మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై విజయం సాధించారు. 10 వేలకుపైగా ఓట్ల తేడాతో కూసుకుంట్ల విజయం సాధించారు.

# మునుగోడు ఓటమితేనే ఈడి,ఐటి దాడులు

(మొదటి పేజీ తరువాయి)

ఎల్పీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. మునుగోడులో ఇద్దరు నేతలు టీఆర్ఎస్ గెలుపునకు కృషి చేశారని, అందుకే బీజేపీ టార్గెట్ చేసిందని ఆరోపించారు. బీసీల వ్యతిరేక పార్టీ బీజేపీ అని మరోసారి రుజువైందన్నారు. బీజేపీ డీఎన్ఏలోనే బీసీ వ్యతిరేకత ఉందని, బీసీలకు మండల్ కమిషన్ రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే బీజేపీ కమండల్ యాత్రతో దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. టీఆర్ఎస్ నుంచి బీసీ నేతలను దూరం చేసే కుట్రకు బీజేపీ పాల్పడుతోందని, ఆ కుట్రలకు లొంగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బీజేపీ చేష్టలను గట్టిగా ప్రతిఘటించి తీరుతామన్నారు. బీసీ గణన చేయమంటే చేయరని.. బీసీ మంత్రిత్వ శాఖ వేయరని.. కానీ బీసీ నాయకుల వేధిస్తారా? అని నిలదీశారు. బీజేపీ ఆటలో తెలంగాణలో సాగవని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఈడీ, ఐటీలకు బీజేపీ తప్ప ఇతర పార్టీల నేతలే కనిపిస్తున్నారని.. బీసీ నేతలు ఆత్మగౌరవంతో బతికేవారని.. అందుకే బీజేపీ వారిని దెబ్బతీయాలని చూస్తోందని మండిపడ్డారు. టీఆర్ఎస్ విజయాన్ని తట్టుకోలేకే బీజేపీ దాడులు చేయిస్తోందని, రాజకీయంగా బీసీలను తొక్కే కుట్ర బీజేపీదని ఆరోపించారు. బీజేపీ ఆటలు సాగనివ్వమని.. బీసీలపై చేస్తున్న దాడులను దేశం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ ఇతర పార్టీలను కలుపుకొని ఈడీ, ఐటీ దాడులపై పోరాటం చేస్తుందన్నారు. తమ కులం నేతలను బీజేపీ కావాలనే టాగ్గెట్ చేస్తోందని, బీజేపీకి బీసీల మద్దతు దక్కదన్నారు. అమిత్ షా కళ్లు తెరవాలని.. బీజేపీ కుట్రలు ఆపకపోతే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని స్పష్టం చేశారు. బీజేపీపై పోరాడే సత్తా ఉన్న బలమైన నేత కేసీఆర్ అని.. అందుకే టీఆర్ఎస్‌ను ఈడీ, ఐటీలతో బలహీనపరిచే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. ÷ఖసీ వ్యాపారవేత్తలను రాజకీయంగా ఎదగకుండా బీజేపీ కుట్ర చేస్తోందని ఎమ్మెల్యే జాజుల సురేందర్ విమర్శించారు. గంగుల కమలాకర్, రవిచంద్ర రాజకీయాల్లోకి రాక ముందు నుంచే వ్యాపారాల్లో ఉన్నారని, బీజేపీ వ్యాపారస్తులు ఈడీ, ఐటీలకు కనిపించరా? అని ప్రశ్నించారు. మునుగోడు ఓటమిని బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని, బీసీలకు ఏ మేలు చేసిన పాపాన బీజేపీ పోలేదన్నారు. మున్నూరు కాపులతో పాటు అన్ని వర్గాలను ఆదుకుంటున్న ఏకైక నేత కేసీఆర్ అన్నారు. కేసీఆర్‌కు బీసీల మద్దతును బీజేపీ ఓర్వడం లేదని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పదిశాతం పెంచారు సరే.. మరి బీసీ జనగణన ఎప్పుడు చేస్తారంటే కేంద్రం ఏం చెప్పదని మండిపడ్డారు.

కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్న బీజేపీకి బుద్ధి చెబుతామని, కేసీఆర్ పాలనలో బీసీలు ఎదగడం బీజేపీకి ఇష్టం లేదన్నారు. బీజేపీ డై వర్షన్ రాజకీయాలు చేస్తోందని, గంగుల, రవిచంద్రలపై ఈడీ, ఐటీదాడులను ఖండిస్తున్నామన్నారు.

# ఎలాంటి నోటీసు అందలేదు

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ స్ట్రీట్ లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంత్రి గంగుల ఈ వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఏపీలో జరిగిన గ్రానైట్ ఎగుమతుల కుంభకోణం కేసులో ఈడీ, ఐటీ విభాగాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి. ఇందులో భాగంగా బుధవారం జాయింట్ ఆపరేషన్ చేపట్టి హైదరాబాద్, కరీంనగర్ లో ఆకస్మికంగా దాడులు చేశాయి. మంత్రి గంగుల కమలాకర్, ఆయన కుటుంబ సభ్యుల ఇండ్లు, ఆఫీసులతో పాటు మరికొందరు గ్రానైట్ వ్యాపారుల ఇండ్లు, ఆఫీసులు, క్వారీల్లో తనిఖీలు చేశారు. ఈనేపథ్యంలో మంత్రి గంగుల బుధవారం రాత్రి దుబాయ్ నుంచి హైదరాబాద్ కు చేరుకున్నారు. ఈడీ, ఐటీ సంస్థలకు సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. తాను విదేశీ పర్యటనలో ఉన్నప్పుడు ఈడీ అధికారులు వచ్చారని, ఇంటి తాళాలు తీయమని చెప్పింది తానేనన్నారు. ఇంట్లోని ప్రతి లాకర్ని ఓపెన్ చేసి చూసుకొమ్మని చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. సోదాల్లో ఎంత క్యాష్ దొరికిందో, ఏమేం స్వాధీనం చేసుకున్నారో దర్యాప్తు అధికారులే చెప్పాలన్నారు. మైనింగ్, రాయల్టీకి సంబంధించిన అంశాలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనివని చెప్పారు. బయటి దేశాల నుంచి డబ్బులు హవాలా మార్గంలో తెచ్చామా అనేది ఈడీ.. డబ్బులు అక్రమంగా నిల్వ ఉంచామా అనేది ఐటీ విభాగం చూస్తోందన్నారు. వీటికి సంబంధించి తమ సంస్థల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని మంత్రి గంగుల తేల్చి చెప్పారు.

## పోలీస్ కస్టడీకి
# ఫామ్‌హౌజ్ నిందితులు

(మొదటి పేజీ తరువాయి)

దర్యాప్తు బృందం విచారించనుంది. ఈ సందర్భంగా నకిలీ ఆధార్, పాన్‌కార్డులు, వంద కోట్లపై ఆరాతీయనున్నారు. కాగా, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర సర్కారు కీలక నిర్ణయం తీసుకొన్నది. ఎమ్మెల్యేలకు ఎర కేసు అత్యంత సున్నితమైనది కావడం, సంచలనాత్మకంగా మారడంతో ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాల్సి ఉండటుందని,



కేసును మరింత లోతుగా దర్యాప్తు జరిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. కేసును తప్పుదోవ పట్టించేందుకు బీజేపీ స్థానిక కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు పిటిషన్లు వేసి సీబీఐకి అప్పగించాలని కోరుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం.. ఈ కుట్రను పూర్తిగా బద్దలు కొట్టేందుకు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. వివిధ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం ద్వారా ప్రభుత్వాలను పడగొట్టాలనే లక్ష్యంతో బీజేపీ తరఫున దూతలుగా వచ్చిన ముగ్గురు బ్రోకర్లను హైదరాబాద్ పోలీసులు సాక్ష్యాధారాలతో పట్టుకోవడం తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇతర రాష్ట్రాల నుంచి మధ్యవర్తులు రావడం, వారి వెనుక 'పెద్దలు' ఉన్నట్టు అనుమానాల నేపథ్యంలో తెలంగాణ అనుభవజ్ఞులైన అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని డీజీపీ మహేందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డీజీపీ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొన్న సర్కారు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసింది. ఆయనతోపాటు నేరాల దర్యాప్తులో అపార అనుభవం, నూతన సాంకేతికతను ఉపయోగించుకోవడంలో నైపుణ్యం ఉన్న ఉన్నతాధికారులను ఈ బృందంలో సభ్యులుగా నియమించింది. నల్లగొండ ఎస్పీ రెమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ కల్మేశ్వర్ సింగన్వర్, శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, నారాయణపేట ఎస్పీ వెంకటేశ్వర్లు, రాజేంద్రనగర్ ఏసీపీ గంగాధర్, మొయినాబాద్ ఎస్‌హెచ్‌వో లక్ష్మీరెడ్డి ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు.

# బీజేపీ నాయకులకు భయమెందుకు..?

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వండంటూ కోర్టుల్లో పిటిషన్ వేస్తాడు. తడిబట్టలు, పొడిబట్టలు, ప్రమాణాలు అంటున్నారు. కేసు విచారణ ఆపాలనేమో పార్టీ ప్రధాన కార్యదర్శి కోర్టుల్లో కేసులు వేస్తాడు. 8 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలగొట్టి తెలంగాణకు వచ్చి, దొరికిపోయేసరికి కుడితిలో పడ్డంత పనైంది అని హరీశ్‌రావు అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు అంశంలో మఠాధిపతులను, స్వామిజీలను తెలంగాణలో నగ్నంగా ప్రభుత్వం బయటపెట్టింది. ఆ దొంగలను ప్రభుత్వం జైల్లో పెట్టింది. దీంతో వారు ఆగమాగం అవుతున్నారు. నిద్ర కూడా పోతలేన్నట్టుంది. 24 గంటలు కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. మీకు సంబంధం లేకపోతే కోర్టుల తలుపులు ఎందుకు కొడుతున్నారు. ఈ కేసుతో మాకు సంబంధం లేదని టీవీ చర్చల్లో చెబుతున్నారు. వారెవరో తెలియదని, వారిని కేసీఆరే పంపిండని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. మరి సంబంధం లేకపోతే బీజేపీ ప్రధాన కార్యదర్శి సిట్‌ను రద్దు చేయమని ఎందుకు అడుగుతున్నారు. ఎందుకు భయపడుతున్నారు అని ప్రశ్నించారు. మొన్ననేమో ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి హైకోర్టుకు వెళ్లారు. పాదర్శకంగా విచారణ జరగాలనే ఉద్దేశంతో సిట్ ఏర్పాటు చేస్తే, రద్దు చేయాలని కోర్టులో కేసు వేశారు. బీజేపీ బండారం బయటపడుతదనో ఉద్దేశంతో, దీన్ని ఆపాలని చూస్తున్నారు. పరువు కాపాడుకుందామని ప్రయత్నం చేస్తున్నారు. నిజాన్ని ఒప్పుకోవడమే మీ ముందున్న మార్గం. మరో గత్యంతరం లేదు. బీజేపీ నాయకులను ప్రజలు గమనిస్తున్నారు. కేసుతో సంబంధం లేదంటూనే ప్రధాన కార్యదర్శి కేసులు ఎందుకు వేస్తున్నారు. ఢిల్లీ, గల్లీ నాయకులు గత్తర గత్తర అవుతున్నారు. ఎక్కడైనా ఇలాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు.. కేసు త్వరగా విచారణ జరగాలని, నిజ నిజాలు తేల్చాలని డిమాండ్ చేస్తారు. కానీ దర్యాప్తు మీద స్టే ఇవ్వాలని కోరడం ఏంటని ప్రశ్నించారు. భారత సర్వోన్నత న్యాయస్థానం కూడా బీజేపీ బ్రోకర్ల వీడియోల గురించి ప్రస్తావించినట్లు వార్తా పత్రికలు, టీవీల్లో చూసినట్లు హరీశ్ రావు పేర్కొన్నారు. గవర్నర్ నిన్న తుషార్ పేరు ఎందుకు ప్రస్తావించారో తెలియదు. మేం మాట్లాడిందేమో రాహుల్ గాంధీ మీద పోటీ చేసి ఓడిపోయిన తుషార్ గురించి. ఆమెనేమో తన వ్యక్తిగత ఏడీసీ తుషార్ గురించి మాట్లాడారు. తుషార్ ప్రస్తావన ఎందుకు తెచ్చిందో అర్థం కాలేదు. ఆ విషయాన్ని ఇవాళ మేం పత్రికల్లో చూశామని తెలిపారు. బీజేపీ నాయకులకు తెలంగాణ పోలీసుల మీద విశ్వాసం లేదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ పోలీసుల మీద కుట్రపూరితమైన వైఖరిని బీజేపీ అవలంభిస్తుంది. దొంగను పట్టుకోవడం తప్పా? ఎమ్మెల్యేలను కొంటామని చెప్పి అడ్డంగా దొరికిపోయిన తర్వాత వారిని అరెస్టు చేయడం తప్పా? గంటకో మాట మాట్లాడుతున్నారు. దొరికిపోయి పూటకో మాట మాట్లాడుతున్నారు. కోర్టుల్లో ఒకటి, ప్రెస్‌మీట్లలో ఒకటి, టీవీ చర్చల్లో ఒకటి మాట్లాడుతున్నారు. బీజేపీ నాయకుల బహురూప వేషాలను, నాటకాలను తెలంగాణ ప్రజలు గమనించాలి. నగ్నంగా దొరికిపోయి, బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. సంబంధం లేని కేసు అయితే ఎందుకు కోర్టులకు వెళ్తున్నారు. ప్రజలకు అన్ని విషయాలు స్పష్టంగా అర్థమవుతున్నాయి.

## శ్రీమద్భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞంలో పాల్గొన్న జడ్పీ చైర్పర్సన్ దావ వసంత

**జగిత్యాల రూరల్ నవంబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల తాటిపెల్లి గ్రామంలో సురభి గోశాల, గీతా సత్సంగ్, వికాస తరంగిణి, సత్యసాయి






సేవాసమితి, జగిత్యాల వారి నిర్వహణలో శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్య "కౌశిక" చే "48వ శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచన జ్ఞాన యజ్ఞము" కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత, జగిత్యాల ఎమ్మెల్యే సతీమణి రాధిక సంజయ్. వారి వెంట సర్పంచ్ రత్నమాల, ఉప సర్పంచ్, గణేష్, నాయకులు చిట్ల అంజన్న, తెలంగాణ జాగృతి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు జమున మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




జగిత్యాల రూరల్ మండల తాటిపెల్లి గ్రామంలో సురభి గోశాల, గీతా సత్సంగ్, వికాస తరంగిణి, సత్యసాయి సేవాసమితి, జగిత్యాల వారి నిర్వహణలో నంబి వేణుగోపాలాచార్య "కౌశిక" చే 48వ శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచన జ్ఞానయజ్ఞము" కార్యక్రమం లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా. సంజయ్ కుమార్, రాధిక.



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు లోకల్ బాడిస్ కలెక్టర్ గా భాద్యతలు స్వీకరించిన 'మంద మకరంద్' ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి



హుజురాబాద్ గురుకుల బాలికల పాఠశాలలో పిల్లలకు జరుగుతున్న వైద్య పరీక్షలను పరిశీలించిన అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్, ఇతర అధికారులు.

## ఉచిత చెవి, ముక్కు, గొంతు చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే

**జగిత్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** ఆపి ప్రివెంటివ్ హెల్త్ క్లినిక్, జగిత్యాల క్లబ్ వారి అధ్వర్యంలో ఉచిత చెవి, ముక్కు, గొంతు చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అనంతరం ఇటీవల మరణించిన క్లబ్





మెంబర్ జకిలేటి నరేందర్ రావు కుటుంబ సభ్యులకు ఆర్ఓఓ. 5 లక్షల చెక్కు అందజేసి, దర్మాజి పెట్ గ్రామానికి చెందిన దివ్యంగుడికి ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం ఎమ్మెల్యే ను సన్మానించిన జగిత్యాల క్లబ్ సభ్యులు.

### పద్య రచన లకు పాదులు నాటిన

# దివంగత పద్య రచయిత గంగరాజు దామోదర్ రావు

**జనగామ నవంబర్ 10 (ప్రజామంటలు):** నేటి సమాజంలో కొరవడుతున్న,దిగజారితున్న పడిపోతున్న నైతిక విలువలు ప్రధాన అస్త్రాలతో సాహిత్య సృజనాత్మకతను పెంపొందిస్తూ సమాజంలో అన్ని వర్గాలను కదిలించాలి, ఆలోచించాలి అనే విశాలమైన దృక్పథం ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ తెల్ల కాగితం లాంటి పసి హృదయాలలో ప్రభావితం చేసిన ప్రతిభాశాలీ దివంగత గంగరాజు దామోదర్ రావు. జనగామ జిల్లా పెద్దరాంచర్ల గ్రామంలో జన్మించిన దామోదర్ రావు మన మధ్యలో నుండి 9 యేళ్లు గడిచిన ఆయన చేసిన పనులు మన కళ్లముందు నేటికి కదలాడుతూనే ఉన్నాయి. పువ్వు పుట్టగానే పరిమళించునన్న చందంగా గంగరాజు దామోదర్ రావు విద్యార్థి దశనుండే చాలా చురుకైన కుర్రవాడిగా ఉపాధ్యాయుల మన్ననలకు పాత్రుడయ్యారు. దామోదర్ రావు ఏక సంథాగ్రాహి విషయాన్ని ఇట్టే ఆకళింపు చేసుకుని చదువుతో పాటు ఆటల్లోనూ మేటిగా నిలిచేవారు. కబడ్డీ, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, క్యారెమ్స్, చెస్ బాగా ఆడడంలో అందెవేసిన చేయి. ప్రాథమిక విద్యను స్వస్థలం పెద్దరాంచర్ల, సెకండరీ విద్య జడ్ పి హెచ్ ఎస్ బచ్చన్నపేటలో చదివారు. డి.ఒ.ఎల్. పూర్తి చేసుకుని 1966లో తెలుగు పండిట్ గా యు.పి.ఎస్. చిన్నమదూరులో కొలువు తీరారు. తెలుగు సాహిత్యం అంటే మొదటినుండీ మక్కువ ఎక్కువ. ముఖ్యంగా పద్యరచనపై ఆసక్తి మెండు ఉండేది. విద్యార్థి దశల వీరు వ్రాసిన పలు పద్యాలు పండితులను పామరులను విశేషంగా అకట్టుకుని అలోచనలను రేకెత్తించాయి. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన తర్వాత పలు సందర్భాల్లో వారు వ్రాసిన పద్యాలు సాహితీ మూర్తులను సైతం ఔరా అనిపించేవి. కాని ఆ పద్యకుసుమాలు ముద్రణకు నోచుకోలేదు. వృత్తినే దైవంగా భావించే వీరు పనిచేసిన చోటనే కుటుంబంతో సహా ఉండేవారు. తెలుగు ఉపాధ్యాయులైన గణితంలో సైతం మంచి పట్టుతో ఉండేది. దాదాపు 30 సంవత్సరాలు 10వ తరగతి విద్యార్థులకు ఇంటివద్ద గణితాన్ని బోధించేవారు. దామోదర్ రావు దగ్గర విద్యా నేర్చుకున్న చాలా మంది విద్యార్థులు నేడు ఉన్నతోద్యోగులుగా స్థిరపడ్డారు. ఉద్యోగం చేసే ఊరిలో మౌళిక వసతులు ఉన్న లేకున్న సుఖ జీవనానికి పట్టణాల్లో నివాసం చేయాలనే తలంపు లేదు దామోదర్ రావుకి ఎక్కడైతే ఉద్యోగం చేస్తారో అక్కడే ఉండటం వృత్తి ధర్మానికి న్యాయం చేయాలనే తపన వారిలో ఉండేది. అందుకే స్థానికంగా ఉంటూ గ్రామస్తులతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకునేవారు. పర ఊరి వాడైనప్పటికీ పెద్దగా గౌరవించేవారు. పలు వ్యవహారాల్లో న్యాయ సలహా కోసం వీరితో సంప్రదింపులు జరిపేవారు. దామోదర్ రావు ఇల్లు ఎప్పటికీ పిల్లలతో కళకళ వాడుతూ ఉండేది. పిల్లల్లో పద్య పఠనాభిలాషను పెంపొందించడానికి పాఠశాల స్థాయిలో అనేక కార్యక్రమాలు రూపొందించారు. అంత్యాక్షరి పద్య పోటీలు నిర్వహించి పద్య పఠనం ధారణ శక్తిని మెరుగు పరచిచారు. దీనికి తోడు ఛందస్సునేర్పి పద్య రచన వైపు అడుగులు వేసేలా చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందిన వీరు జడ్ పి హెచ్.ఎస్ గూడూరు నుండి పదవి విరమణ పొందారు. నేటి సమాజంలో కొరవడుతున్న నైతిక విలువలను పెంపొందించడానికి పిల్లల కోసం కథలతో కూడిన పద్యాలను



నేర్పాలనే తలంపుతో బాల శతక కథావిపంచిక అనే శతకాన్ని రచించారు. బాల సాహిత్యంలో ఇదో నూతన ప్రక్రియ. ఓ పద్యం అందలనీతిని తెలిపే కథ. పద్య పఠనాసక్తితో పాటు కథా మాధుర్యాన్ని ఆస్వాదించే అవకాశం. చిన్న చిన్న నీతికథలను పెద్దలు సైతం ఇష్టంగా చదివేలా మలిచారు. అహింసాయుత మార్గాన్ని ప్రబోధించిన బుద్దుని చరితనే వారి సిద్ధార్థ పద్య కావ్యం. రస రమ్య పద ఘట్టంతో హృద్యంగా సాగిందా నిర్వచన పద్యగవ కావ్యం. పరిపుష్టమైన పద్య సొబగులు ఈ కావ్య ధార లో కన్పిస్తాయి. మారుతున్న సాహితీ లోకపు పోకడల్లో పద్యానికి గల స్థానాన్ని పదిలపర్చిన దామోదర్ రావు ఒరవడితోనే వారి కుమారుడు గంగరాజు శ్రీనివాసరావు పద్యరచనా వ్యాసంగంతో సాహితీ లోకానికి పరిచయ మయ్యారు. తండ్రి ఆశయాలను తనయుడు ముందు తీసుకుని వెళ్లుతున్న నేపథ్యం నేటి తరానికి ఆదర్శం.

(నేడు పద్య రచయిత గంగరాజు దామోదర్ రావు 9 వర్ధంతి సందర్భంగా ఈ వ్యాసం)

గుడికందుల కృష్ణ
ప్రజామంటలు, రిపోర్టర్
జనగామ, 9440973305

# యావర్ రోడ్ విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి

- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దూమల గంగారాం డిమాండ్

**జగిత్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం నుండి పాత బస్టాండ్ వరకు గల యావర్ రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దూమల గంగారాం డిమాండ్ చేశారు. గురువారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావర్ రోడ్డు విస్తరిస్తామని చెప్పి 2018 ఎన్నికల్లో భాగంగా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించిన రోడ్డు విస్తరణ చేయలేదు కానీ మేము అధికారంలోకి వస్తే రోడ్డు విస్తరణ చేస్తామని చెప్పడం జరిగిందని, నాలుగు సంవత్సరాలు గడిచిన ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాల ముందే విస్తరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఇరువైపులా ఉన్న వ్యాపారస్తుల ఒత్తిళ్లకు తలొగ్గి నేటి వరకు విస్తరణ చేపట్టడం లేదని పట్టణ సుందరికరణలో భాగంగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసిన మున్సిపల్ యంత్రాంగం రోడ్డు వెడల్పు చేయడంలో అలసత్వం చేస్తూ అక్కడ ప్రమాదాలకు కారణమవుతొందన్నారు. ప్రధానంగా కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఉన్న పెట్రోల్ బంక్ ప్రమాదాలకు కారణమవుతున్న ఏ నాయకుడు మాట్లాడకుండా ఆ వ్యాపార వేత్తకే వత్తాసు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మొదట కొత్త బస్టాండ్ దగ్గరలో భారత్ పెట్రోల్ బంక్ నుండి పనులు చేయాలి కావున అక్కడ బలమైన వ్యాపార వేత్త ఉన్నాడని అతనికి ప్రజాప్రతినిధులు కొమ్ముకాసి పనులు చేయడం లేదని జిల్లా




ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. తక్షణమే ఇచ్చిన హామీ ప్రకారం యావర్ రోడ్డు వెడల్పు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని గంగారాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, సురుగు శ్రీను, బోనగిరి కిషన్,యువజన జిల్లా కన్వీనర్ బోల్లే అనిల్, మోతె సుధాకర్, ఎమ్మార్పీఎస్ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ దీకొండ మహేందర్, ముప్పారపు స్వామి, జగిత్యాల మండల యువజన అధ్యక్షులు బిరుదుల శ్రీనివాస్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### సాయి కిరణ్ మూజికల్

# యూట్యూబ్ ఛానల్ లోగో ఆవిష్కరణ

**జనగామ నవంబర్ 10 (ప్రజామంటలు):** మరుగున పడిన జానపదాలను వెలికి తీసి ప్రసార మాధ్యమం ద్వారా విస్తృత స్థాయి ప్రచారానికి సాయికిరణ్ మ్యూజికల్ ఛానల్ ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఛానల్ ఆదినేత చిలుమోజు సాయికిరణ్ అధ్వర్యంలో యూట్యూబ్ మ్యూజికల్ ఛానల్ లోగోను జనగామ, భవాని నగర్లో గల సాయి మ్యూజిక్ రికార్డింగ్ స్టూడియోలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... జనగామ జిల్లాలో కవులకు కళాకారులకు కొదువ లేదని, గల్లి నుండి ఢిల్లీ, ప్రపంచవ్యాప్తంగా నలుమూలలా ప్రతిభ కనబరుస్తున్న కళా, సాహిత్య ప్రతిభావంతులు కలిగిన ఈ ప్రాంతంలో యూట్యూబ్ ఛానల్ ప్రారంబించడం హర్షదాయకమని అన్నారు. జానపద కళలు, కళారూపాలకు పెద్ద పీట వేసి



ఔత్సాహికులను ప్రోత్సహించడానికి ప్రణాళిక కలిగి ముందుకు సాగాలనే ఆశయం పట్ల పలువురు పెద్దలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందించిన వారిలో సోషల్ డెమోక్రాటిక్ పోరం, స్టేట్ హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రితిదయాళ్, సాదిక్ పౌండేషన్ జనగామ చైర్మన్ న్యాయవాది సాదిక్ అలీ, సాయికిరణ్ తల్లిదండ్రులు చిలుమోజు అనిత దక్షిణమూర్తి, జి. వై. గిరి పౌండేషన్, చైర్మన్ జి. కృష్ణ, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, తెలంగాణ సాంస్కృతిక సారది గట్టగల్ల సంజీవ, కళాకారిణి నీరజ,ఫోటోగ్రాఫర్ మేకల రాహుల్, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి అభినందించారు.

### రుక్మిణి కళ్యాణంతో ముగిసిన

## భాగవత సప్తాహ ఉత్సవాలు

**జగిత్యాల రూరల్ నవంబర్ 10 (ప్రజామంటలు):** ప్రముఖ జ్యోతిష్య, వాస్తు, వేద పండితులు నంబి వేణు గోపాలాచర్య కౌశిక చే గత 7 రోజులుగా అట్టహాసంగా, ఆనందంగా సాగిన 48వ భాగవత సప్తాహం





సాయంత్రం రుక్మిణి శ్రీ కృష్ణ కళ్యాణంతో ముగిసింది. కార్యక్రమంలో ప్రముఖ వాస్తు, జ్యోతిష్య పండితులు నమిలి కొండ రమణాచార్యులు,మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పి చైర్ పర్సన్ దావా వసంత సురేష్, ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ రావు, గోశాల అధ్యక్షుడు రాజిరెడ్డి, కార్యదర్శి కమలాకర్ రావు, మంచాల జగన్, గీతా సత్సంగ్ కార్యదర్శి, పాంపట్టి రవీందర్, వికాస తరంగిని జమున బృందం. సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, సత్యసాయి సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి జనగణన తెల్చకుంటే

### మోడీ గో బ్యాక్ అనే నినాదంతో అడ్డుకుంటాం

### మంగళంపల్లి జనార్ధన్

**జనగామ నవంబర్ 10 (ప్రజామంటలు):** బీసీ జనగణన తేల్చని బీసీ లను గుర్తించని ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రం పర్యటించే అర్హత లేదని బీసీ హక్కుల సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు



మంగళంపల్లి జనార్ధన్ అన్నారు. గురువారం కార్యాలయంలో జరిగిన సమావేశంలో జనార్ధన్ మాట్లాడుతూ దేశంలో 53 శాతం ఉన్న బీసీ లను గుర్తించకుండా అనాదిగా నాటినుండి నేటివరకు అన్ని విధాలుగా అణగతొక్కు తుందని విమర్శిం చారు. ఈనాడు బీసీలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. మోడీ గో బ్యాక్ అనే నినాదంతో కార్మికులు ప్రజలు అడ్డుకుంటామని అన్నారు. ఈ డిమాండ్ ను పరిగణనలోకి తీసుకొని హామీ ఇచ్చిన తర్వాతే తెలంగాణ రాష్ట్రంలో పర్యటించాలని, లేదంటే చేదు అనుభవం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దర్శనం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### జనగామ జిల్లా స.హ చట్టం అధ్యక్షులుగా

## గోపాల్ దాస్ ఉపేందర్ నియామకం

**జనగామ నవంబర్ 10 (ప్రజామంటలు):** ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సమావేశంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్ ,రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఎటి ఆంజనేయులు, ఉమ్మడి వరంగల్ అధ్యక్షులు కూర్చపల్లి హరీష్, జనగామ జిల్లా అధ్యక్షులుగా గోపాల్ దాస్ ఉపేందర్ ని నియమించారు. ఈ సందర్భంగా గోపాల్ దాస్ ఉపేందర్ మాట్లాడుతూ.... సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేసేందుకు



జనగామ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు చట్టం మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎల్లువేళలా కృషి చేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన వారందరికీ పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఓపెన్ స్కూల్‌ను పరిశీలించిన ఎంపిపి


**చొప్పదండి నవంబర్ 10 (ప్రజామంటలు):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా నడుపుతున్న స్టడీ సెంటర్ ఎక్సలెంట్ హై స్కూల్,



చొప్పదండి నందు నిర్వహించబడుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ హాజరై పరిశీలించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ.... ఓపెన్ టెన్త్, ఇంటర్ స్టడీ సెంటర్ నిర్వహించడం నిరుపేద విద్యార్థులకు, మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులకు, పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు చాలా ఉపయోగకరమని అన్నారు. ఇట్టి అవకాశం నేరుగా 10వ తరగతి రాయలేని విద్యార్థులకు, వయోజనులకు, స్త్రీలకు ఎంతో ఉపయోగమని, ఇప్పటివరకు సుమారు 150 మంది ఓపెన్ టెన్త్ రాయడానికి నమోదు చేశారని , ఓపెన్ టెన్త్ కళాశాల నడుపుతున్న యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ కే. దేవానంద్, స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్, బండారి రవి, వడ్లూరి శ్రీనివాస్, బీసవేణి రాజశేఖర్ పాల్గొన్నారు.

# గవర్నర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రాలపై దాడి!

కేంద్ర,రాష్ట్ర సంబంధాలు, సమాఖ్య వ్యవస్థపై జరుగుతున్న దాడి, గవర్నర్ వ్యవస్థ ద్వారా కేంద్రం పెత్తనం చెలాయించేలా చేస్తున్న ప్రయత్నాలపై ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. ప్రాంతీయ పార్టీలు తాజా పరిస్థితులపై ఆందోళన చెందుతున్నాయి. దీనిపై ఉమ్మడిగా పోరాడాలన్న ప్రయత్నాలు వ్యక్తం అవుతున్నా సంఘటితం కాలేకపోతున్నాయి. ప్రాంతీయ పార్టీల మధ్య సంఘటితం కావాల్సిన అవసరం ఉంది. గవర్నర్ ఏ రాష్ట్రానికైనా ప్రథమ పౌరుడు. రాష్ట్ర మంత్రిమండలి సలహాలను పాటించడం ఆయన విధి. ఇదే సమయంలో కొన్ని విచక్షణాధికారాలు ఉంటాయి. ఏదైనా రాష్ట్రప్రభుత్వం వివాదాస్పద బిల్లు తెచ్చిన ప్పుడు ఆమోదించకుండా పక్కనపెట్టడానికి అవకాశం గవర్నర్‌కు ఉంటుంది. చాలా సందర్భాల్లో వాటిని తిప్పిపంపుతుంటారు. కేంద్ర చట్టాలకు అతీతంగా ఉంటే రాష్ట్రపతికి నివేదిస్తారు. సహజంగా ఇలా జరుగుతుంటుంది. కేంద్రం మోచేతి నీళ్లు తాగకుండా సమిష్టిగా రాష్ట్రాల హక్కులను కాపాడుకోవలసి ఉంది. ముఖ్యంగా దక్షిణాది సిఎంలు ఏకాభిప్రాయానికి రావాల్సి ఉందన్న అభిప్రాయం కూడా వచ్చింది. నిజానికి గవర్నర్ వ్యవస్థను కాంగ్రెస్ బాగా భ్రష్టు పట్టించింది. దీనిని రద్దు చేయాలన్న అభిప్రాయం ముందునుంచీ ఉంది. రాజకీయపార్టీలు ముందుగా ఈ విషయంలో చర్చ చేయాల్సి ఉంది. మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలుగా విభజించారు. పంచాయత్ రాజ్ చట్టం ఆమోదించిన తర్వాత, స్థానిక స్వపరిపాలన సంస్థలకు హక్కులు ఇవ్వబడ్డాయి. వాటికి అధికారాలు కేటాయించబడ్డాయి. గ్రామాలు అభివృద్ధి చెందాలి. గ్రామాల అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రాల అభివృద్ధితో దేశం అభివృద్ధి చెందుతుంది. దేశంలోని గ్రామాలు, రాష్ట్రాల అధికారాలను నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నది. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. కేంద్రం తరచూ రాజ్యాంగం నిర్వచించిన అధికార పరిధిని ఉల్లంఘిస్తోంది. కేంద్ర తన పరిధిని విస్తరించే క్రమంలో రాష్ట్రాల అధికారాలను ఆక్రమించాలని చూస్తోంది. ఇది కాంగ్రెస్ హయాంలోనూ జరిగింది. ఇప్పుడు మోడీ హయాంలో నిత్యం జరుగుతోంది. నిజానికి కేంద్ర, రాష్ట్ర సంబంధాలు బలహీనపడ్డాయి. అందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రభుత్వమే కారణమని చెప్పు కోవాలి. రాజ్యకాంక్ష విస్తరణతో రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు. జాతీయ విధానాలను తుంగలో తొక్కారు. రాష్ట్రాలన్ని కలిస్తేనే దేశం అవుతుంది. అలాంటి రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రతి దానికీ బిచ్చం ఎత్తుకునేలా పరిస్థితి తీసుకుని వచ్చారు. మరోవైపు బిజెపీయేతర రాష్ట్రాలపట్ల వివక్షత చూపుతోందని ఆయా రాష్ట్రాల సిఎంలు విమర్శిస్తున్నారు. దక్షిణాదిన బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో పెద్దఎత్తున రాజకీయ రభస జరుగుతోంది. గవర్నర్ల చుట్టూ ఇక్కడ రాజకీయం నడుస్తోంది. కేరళ, తమిళనాడు, తెలంగాణల్లో గవర్నర్లకు, రాష్ట్రప్రభుత్వాల మధ్య రచ్చ సాగుతోంది. అసెంబ్లీ ఆమోదించిన కీలక బిల్లులకు ఆమోదం తెలుపకుండా నాన్చడంపై ఆయా ప్రభుత్వాలు భగ్గుమంటున్నాయి.



కేంద్రం చేతుల్లో కీలు బొమ్మలుగా, బీజేపీ ఏజెంట్లుగా వ్యవహరి స్తున్నారని మండిపడు తున్నాయి. వారికి సహాయ నిరాకరణ చేయడమే గాక అధికారాలకు కత్తెర వేసే చర్యలకు కూడా ఉపక్రమిస్తున్నాయి. చివరకు గవర్నర్ పదవినే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. దివంగత సిఎం ఎన్టీఆర్ గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా తప్పు పట్టారు. ఇది ఆరోవేలని అన్నారు. దీనిని రద్దు చేయాలని ఆనాగే పట్టుబట్టారు. అటు గవర్నర్లు కూడా గట్టిగానే గళమెత్తుతున్నారు. కీలకమైన బిల్లులపై ఆమోదముద్ర వేయకుండా పెండింగ్‌లో పెడుతున్నారు. తాము లేవనెత్తిన అంశాలపై వివరణలు ఇవ్వడం లేదని ప్రభుత్వాలను తప్పుబడు తున్నారు. బిల్లులను ఆమోదించడం, తిరస్కరించడం, పెండింగ్‌లో పెట్టడం తమ హక్కని స్పష్టం చేస్తున్నారు. ఇప్పుడు పై మూడు రాష్ట్రాల్లో గవర్నర్లు బిల్లులను తొక్కి పెట్టడంతోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అటు రాజ్‌భవన్, ఇటు రాష్ట్రప్రభుత్వం సామరస్యంగా వ్యవహరిస్తే సమస్యే ఉండదు. కానీ బీజేపీని తీవ్రంగా వ్యతిరేకించే సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ (కేరళ), డీఎంకే (తమిళనాడు), టీఆర్ఎస్ (తెలంగాణ) ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాయి. గవర్నర్ భుజంపై తుపాకీపెట్టి బీజేపీని లక్ష్యంగా చేసుకుంటున్నాయన్న ఆరోపణలూ ఉన్నాయి. అలాగే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు తీసుకునే ప్రతి నిర్ణయాన్నీ తొక్కిపెట్టే అధికారం గవర్నర్‌కూ లేదు. గవర్నర్లను బీజేపీ నేతలుగానే పరిగణించి తీవ్ర స్థాయిలో ఆయా ప్రభుత్వాలు విమర్శిస్తున్నాయి. గవర్నర్లు కూడా ఆ విమర్శలను బహిరంగంగా తిప్పికొడుతుండడంతో సమస్య జటిలమవు తోంది. కొందరు గవర్నర్లు కేంద్ర పెద్దల మనసుకు తగినట్లు వ్యవహరిస్తూ ఆయా రాష్ట్రప్రభుత్వాలను ఇబ్బందులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వివాదాలు మరింత ముదురుతున్నాయి. రాష్ట్రాలు, స్థానిక సంస్థలను లొంగదీసుకునే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అధికారాలను కేంద్రీకరించే ధోరణిని కలిగి ఉందని వారు ఆరోపిస్తున్నారు. బిజెపి అధికారంలోకి రాగానే, రాష్ట్రాల హక్కులను పునరుద్ధరిస్తారని భావించారు. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంలో ప్రదాని మోడీ ఇదే చెప్పారు. కానీ అలా జరగడం లేదు.

వాటి హక్కులకు భంగం కలిగించి, వాటి ఆర్థిక హక్కులను హరించే విధంగా జిఎస్‌టిని అమలు చేస్తోంది. పన్నుల వసూళ్లను కొల్ల గొట్టారు. పరిహారం ఇస్తామని హామీ ఇచ్చినా పరిహారం ఇవ్వటం లేదు. అరకొర పరిహారం కూడా సకాలంలో ఇవ్వటం లేదు. కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకి రావాల్సిన నిధులు కూడా విడుదల చేయడంలేదు. కీలకమైన అంశాలపై చర్చలు లేకుండా, రాష్ట్రాలతో సంప్రదింపులు చేయ కుండానే చట్టాలు చేయడం, నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. ఇందుకు ఎల్ఐసి ప్రైవేటీకరణ, విశాఖ ఉక్కు అమ్మకం లాంటివి ఉదాహరణలుగా చెప్పుకోవాలి. పార్లమెం టులో చట్టాలను ఎటువంటి చర్చ లేకుండా ఆమోదించుకుంటున్నారు. పార్లమెంటులో ప్రత్యేకమైన, అర్థవంతమైన చర్చలు లేకుండా ముగించేస్తున్నారు. పార్లమెంట్ సభ్యులు లేవనెత్తిన ఏ ప్రశ్నలకు సరైన సమాధానాలు రావడం లేదు. మోడీ ప్రభుత్వం ఎవరికీ జవాబు దారీతనం లేని విధంగా వ్యవహరిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మెజారిటీ ఉన్నందున ప్రతి చర్యను నిర్మొహ మాటంగా అమలు చేస్తున్నది. ఈ చర్యలన్నీ ఒక్కో రాష్ట్రంలో గవర్నర్ కార్యాలయాన్ని ఉపయోగించి అమలు చేయవచ్చని భావిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికైన మంత్రివర్గం ఉన్నప్పుడు, గవర్నర్ కార్యాలయం ద్వారా రాష్ట్రాన్ని పాలించాలని కోరడం రాజ్యాంగ విరుద్ధం. ప్రతిపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాల్లో రాజ్‌భవన్ ద్వారా సమాంతర ప్రభుత్వాన్ని నడపాలని చూస్తున్నారు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## నేస్తం చేసిన సాయం

శీను బడికి మామిడి తోట దాటి వెళ్ళాలి. ఆ తోట మొదట్లో పెద్దవేప చెట్టు కింద అమ్మవారి బొమ్మ ఉంది. బడికి వెళ్లేప్పుడు పిల్లలు దణ్ణం పెట్టుకుని వెళతారు. అక్కడ ఊరి వాళ్ళు వేసవిలో పూజలు చేస్తారు.



ఆరోజు శీను వాళ్ళ అమ్మ ఇచ్చిన అరటిపండు అమ్మవారి బొమ్మ దగ్గర పెట్టి దణ్ణం పెడుతుంటే ఒక కోతిపిల్ల చెట్టు మీదనుంచి దూకి పండు తీసుకొని ఉడాయించింది. శీను, రాజు అదిచూసి ఆశ్చర్య పోయి నవ్వుకున్నారు. అప్పటినుండి వాళ్ళు దానికి పళ్ళు, తిను బండారాలు పెడుతూ స్నేహితులయ్యారు.

వేసవి రాగానే ఊరి వాళ్ళు అమ్మవారి పూజ కోసం తోట దగ్గరకు వచ్చారు. రాజు, శీను కూడా వాళ్ళ అమ్మ, నాన్న లతో పూజకు వచ్చారు. అమ్మవారి దగ్గర పసుపు, కుంకుమ పెట్టి ప్రసాదాలు తయారు చేయసాగారు .శీను వాళ్ళమ్మ పక్కన ఉన్న మామిడి చెట్టు కింద పొయ్యి పెట్టి పొంగలి వండుతోంది. రాజు, శీను చిన్న చిన్న పుల్లలు ఏరి తెచ్చి అమ్మకు ఇస్తున్నారు.

ఇంతలో ఆ చెట్టు మీదకి శీను నేస్తం కోతి వచ్చింది. దాన్ని చూసి శీను, రాజు పలకరింపు గా చేయి ఊపారు. అది పళ్ళు ఇకిలించసాగింది. ఉన్నట్టుండి పెద్దగాలి వేయడం తో పొయ్యిలో మంట ఎగిసిపడింది. కోతి కొమ్మమీదనుండి పుల్లలు విరిచి విసిరింది. అది ఆలా విసురుతుంటే తగుతాయని శీను దాన్ని కోప్పడి వెళ్ళిపో అన్నాడు. అది ఆకులు తుంచడం వీళ్ళమీద వేయడం మొదలుపెట్టింది. అరే దీని అల్లరి మరీ ఎక్కువగా ఉంది అని రాజు, శీను కూడా కోపంగా ఫోపో అని అరిచారు.


అది ఊరుకోకపోగా కొమ్మమీదనుండి పొయ్యి మీద ఉచ్చ పోసింది. దాంతో శీను, రాజు, అమ్మ ఛాయ్, ఛండాలంగా అంతా పాడుచేసింది అని తిట్టుకుంటూ అక్కడనుండి మరో చెట్టుకిందకి వెళ్లారు. వెంటనే కోతి ఆ కొమ్మనుండి మరో చెట్టుమీదకి దూకింది. వాళ్ళు అప్పటివరకు పొంగలి వండుతున్న చెట్టు కొమ్మ ఫేళాఫెలా మంటూ విరిగి పడింది. క్షణం లో ప్రమాదం తప్పింది. మనని ఆ కోతి కాపాడింది. అది మనని వెళ్ళమని చెప్పాలని చూసింది. మనకు తెలియలేదు. మన నేస్తం కోతి మనని కాపాడింది. అనుకుంటూ అరటిపండు అది కూచున్న కొమ్మ మీదకు విసిరారు. పండు తింటూ అది పళ్ళు ఇకిలించింది.

- ఏం.కృష్ణ కుమారి, విజయవాడ.

# మాడపాటి జీవితమే ఆంధ్ర ఉద్యమ చరిత్ర

## నవంబర్ 11... ఆంధ్ర పితామహుని వర్ధంతి

మాడపాటి హనుమంతరావు ఒక వ్యక్తి కాదు. ఒక మహాసంస్థ. ఆయన జీవిత చరిత్రమే తెలంగాణ ఆంధ్రోద్యమ చరిత్ర. అందుకే ఆంధ్ర పితామహుడని పేరుపొందిన ప్రజానాయకుడు ఆయన. నాటి నిజాం రాజ్యంలోని తెలుగు వారిలో జాగృతిని కలిగించి, సామాజిక, సాంస్కృతిక రాజకీయ వికాసానికై నిరంతర కృషిచేసిన ప్రముఖుడు, బహుభాషా పండితుడు మాడ పాటి. తెలంగాణలో చైతన్యాన్ని తెచ్చిన తొలి తెలుగు నాయకునిగా ఆయన సుపరిచితుడు. ఆయన ఒక విజ్ఞాన సర్వస్వము. ఆయన బ్రిటీష్, నిజాం రాజ్యాల సరిహద్దు లలో ఉన్న ఎర్రుపాలెం వాస్తవ్వుడు కనుక నిజాం ఆంధ్రులందరిలో ముందు మేల్కొన్నాడు. తన దేశీయుల్ని మేల్కొలిపినాడు. 1904లో హనుమకొండలో శ్రీరాజరాజ నరేంద్ర ఆంధ్రభాషా నిలయంలో సన్నని జాలుగా బయలుదేరిన ఆయన ఆంధ్రోద్యమం గోల్కొండ పత్రికలో పరిపుష్టినందుకుని, ఆంధ్రమహా సభలలో వాహినిగా ప్రవహించింది. హనుమంతరావు 20వ శతాబ్ది తొలిదశకంలో హైదరాబాద్ రాజ్యంలోని తెలుగు ప్రాంతాల్లో (నేటి తెలంగాణ) ఆంధ్రోద్యమం వ్యాప్తి చేసేందుకు కృషిచేశారు. న్యాయవాద వృత్తిని చేపట్టిన మాడపాటి, విజయవంతమైన లాయరుగా పేరుపొందారు. తీరిక సమయాలన్నిటా ఆంధ్రోద్యమానికి, తెలంగాణాలో గ్రంథాలయాల అభివృద్ధికి కేటాయించేవారు. ఆంధ్ర జన సంఘం, ఆంధ్ర మహాసభ వంటి ప్రజాసంఘాల స్థాపనలోనూ, వాటి నిర్వహణలోనూ కీలకపాత్ర వహించారు. 1885 జనవరి 22 (తారణ సంవత్సర మాఖ శుద్ధ షష్ఠి) న కృష్ణా జిల్లా, నందిగామ తాలూకా పొక్కునూరులో వెంకటప్పయ్య, వెంకట సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. వీరు ఆరువేల నియోగి బ్రాహ్మణులు. ఆయన తండ్రి గ్రామాధికారిగా పనిచేసేవాడు.



ఐదు సంవత్సరాల వయసులోనే తండ్రి చనిపోగా, సూర్యాపేటలో ఉద్యోగం చేస్తున్న మేనమామ దగ్గర పెరిగారు. హన్మకొండలోని ఉన్నత పాఠశాలలో చేరి మద్రాసు యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్ష ఉత్తీర్ణులు అయినారు. వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో నెలకు 40 రూపాయల వేతనంపై మీర్‌మున్షీ (హెడ్‌క్లర్క్) ఉద్యోగంలో చేశారు. ఎనిమిది సంవత్సరాలు ఆ ఉద్యోగంలో ఉండి హైదరాబాద్ కొచ్చి 'లా' పరీక్ష పూర్తిచేసి ప్రాక్టీసు పెట్టారు. వకాలత్ విడిచి పెట్టేనాటికి ఆయనకు నెలకు ఆరువందల ఆదాయం వచ్చేది. పంతులు సేవ రాజకీయ పార్టీల ద్వారా జరగ లేదు. నిర్మాణాత్మకమైన సంస్థలద్వారా జరిగింది.

ఒకానొక పరాభవాగ్నిలోంచి పుట్టింది నిజాం ఆంధ్రోద్యమం. 1921 సంవత్సరం నవంబరు 12వ తేది వివేక వర్ధనీ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ హిందూ సంస్కార సభ జరుగగా, ఆ సభలో అనేక మంది ఇంగ్లీషు, ఉర్దూ, మరాఠీ భాషలలో మాట్లాడు తున్నారు. ఆంధ్ర ప్రతినిధులు మాడపాటి హనుమంతరావు, ఆలంపల్లి వెంకటరామారావు, ఇద్దరూ హైకోర్టు న్యాయవాదులు. మహారాష్ట్ర బాహుళ్యమైన సభలో తెలుగులో మాట్లాడినారు. సభలోని వారు విసుక్కున్నారు. నిరసన ప్రకటించారు. అల్లరి చేసారు. తమ వీపులు సభావేదిక వైపు తిప్పి వినమన్నారు. ఈ దుశ్చర్య, అవమానం ఆంధ్రులు భరించలేక పోయారు. ఆ రాత్రికి రాత్రే టేకుమల రంగారావు ఇంట్లో సమావేశమై కర్తవ్యం ఆలోచిం చారు. ఆంధ్రుల అభిమాన సంరక్షణ కోసం, ఆంధ్రుల వ్యక్తిత్వ నిరూపణ కోసం ఒక సంఘం స్థాపించుకోవాలని నిర్ణయించు కున్నారు. ఆ సంఘం పేరు నిజాం రాష్ట్ర ఆంధ్రజన సంఘం. అధ్యక్షుడు రావు బహదూర్ సామల వెంకటరెడ్డి, కార్యదర్శి మాడపాటి హనుమంతరావు. తరువాత మహారాష్ట్ర కన్నడ పరిషత్తులు కూడా ఏర్పాడ్డాయి. నాటివరకు ఏ ఉద్యమమైనా నగరానికే పరిమితమై ఉండేది. ఆంధ్రులుగా గ్రామ సీమలకు వెళ్లారు. ఆంధ్రులలో ఐకమత్యం, చైతన్యం, విద్య, స్త్రీల వికాసం మొదలైన వాటికి కారకులయ్యారు. తాము మేల్కొని ఇతరులను మేల్కొలి పారు. ఆంధ్రసంఘం పెద్ద ఆశయాలతో బయల్దేరింది. గ్రామీణుల విజ్ఞానం వృద్ధి చేసి, వాళ్ళ కళ్ళు తెరిపించడానికి గ్రంథాలయాలు, రైతుల ఇక్కట్లు పోగొట్టడానికి రైతు సంఘాలు, వ్యాపార పరిస్థితులు బాగు పరచ డానికి వర్తక సంఘాలను స్థాపించింది. పటేల్- పట్వారీల జులంతో, భూస్వాముల వెట్టి చాకిరితో, అధికారుల దౌర్జన్యంతో బాధపడుతున్న నిర్భాగ్యపు ప్రజల శ్రేయస్సుకోసం పనిచేసింది. ఆంధ్ర జన సంఘం నాయకులు జిల్లాలు తిరిగి కర్తవ్య ప్రబోధం చేశారు. మాడపాటి గ్రంథాలయోద్యమం లోనూ చెప్పుకోదగ్గ కృషి సాగించారు. ఆయన తనకు సన్మానం ద్వారా లభించిన సొమ్మును కూడా గ్రంథాలయాల అభివృద్ధికే అంద జేశారు. హైదరాబాద్‌లోని శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం, హనుమకొండ లోని రాజరాజ నరేంద్ర ఆంధ్ర గ్రంథాలయం కూడా ఆయన అభివృద్ధి చేసినవే. వీటిలో శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం నిజాం పాలిత తెలుగు ప్రాంతంలోని తొలి తెలుగు గ్రంథాలయంగా చారిత్రిక ప్రశస్తి పొందింది.

ఆ రోజుల్లో గ్రంథాలయాలు నడపడం అంత సులభమైన పనికాదు. నాటి ప్రభుత్వ దృష్టిలో గ్రంథాలయా లంటే విప్లవ కేంద్రాలే. అయినా పాలకులతో ఉత్తరాల ద్వారా అనుమతులు పొందారు. 4వ ఆంధ్ర మహాసభ కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో 1935 సంవత్సరం జనవరి 26, 27, 28 తేదీలలో జరిగింది. గద్దె నెక్కించడమేకానీ తాను ఎక్కే స్వభావం హనుమంతరావులో లేదు. సభ్యులు పట్టుపట్టాక, పంతులు అధ్యక్ష పీఠం వహించక తప్పలేదు. అప్పుడే అక్కడే జరిగిన మహిళా సభకు పంతులు అర్ధాంగి అధ్యక్షత వహించారు. భర్త, మరొక వైపు భార్య ఒకేసారి ఒక స్థలంలో జంటగా సాగుతున్న ఆంధ్ర మహా సభకు, ఆంధ్ర మహిళా సభకు అధ్యక్షత వహించడం అపూర్వం, అపురూపం. మాడపాటి షష్టిపూర్తి ఉత్సవం 1946 ఫిబ్రవరిలో రెడ్డి హాస్టల్ ఆవరణలో మహావైభవోపేతంగా జరిగింది. దీనికి రాజ్ బహదూర్ వెంకట్రామి రెడ్డి ఆహ్వాన సంఘాధ్యక్షులు కొండా వెంకటరంగారెడ్డి కార్యదర్శి. ఇందులో పంతులుకు తులాభారం జరుపగా, సంబంధిత రూ.6400 డబ్బును ఆయన మహిళా కళాశాలకు విరాళంగా ఇచ్చారు. హనుంతరావు బాలికల కోసం నారాయణ గూడలో స్థాపించిన పాఠశాల ఆయన స్మారక కళాశాలగా నడుస్తున్నది.

బూర్గుల ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పంతులు ఉస్మానియాకు శాశ్వత సెనెటు సభ్యులుగా నియమితులైనారు. తరువాత నాలుగేళ్ళు సిండికేటు సభ్యులుగా ఉన్నారు. భారత దేశములో ప్రప్రథమ బాలికల పాఠశాలలో ఒకటైన మాడపాటి హనుమంతరావు బాలికోన్నత పాఠశాల హైదరాబాదులో నారాయణ గూడలో స్థాపించాడు. బాలికల కోసం ఆయన ఎన్నో పాఠశాలలను నెలకొల్పారు. ఆయన విద్యారంగానికి చేసిన సేవలను పురస్కరించుకొని ఉస్మానియా విశ్వ విద్యాలయం 1956లో డాక్టరేటు బిరుదు నిచ్చి సత్కరించింది. 1955లో కేంద్ర ప్రభుత్వం 'పద్మ భూషణ' బిరుదు ప్రసాదించింది. ఆ బిరుదు పొందిన తెలుగు వారిలో ఆయనే ప్రథములు. అనారోగ్య కారణాలతో ఢిల్లీ వెళ్ళలేక పోగా, మరుసటి సంవత్సరం రాష్ట్రపతి డా.బాబు రాజేంద్రప్రసాద్ హైదరాబాద్ విచ్చేసినప్పుడు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో స్వహస్తాలతో మాడపాటికి 'పద్మ భూషణ్' బహూకరించారు. మాడపాటి మంచి కవి, రచయిత. మొత్తం పదమూడు కథలు రాశారు. వీటిలో హృదయశల్యం, రాణీసారందా, ముసలిదాని ఉసురు, నేనే, అగ్ని గుండం, నాడు నీ పంతం, నేడు నా పంతం, ఆత్మార్పణం, తప్పు, ఎవరికి, విధి ప్రేరణం అనే కథలు 'మల్లికాగుచ్ఛం' పేరుతో 1911 లో పుస్తక రూపం దాల్చాయి. మాడపాటికి రచయితగా శాశ్వత కీర్తిని అందించిన గ్రంథం 'తెలంగాణ ఆంధ్రోద్యమం'.

రాష్ట్రానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత 1951లో హైదరాబాద్ నగర పాలక సంఘానికి పంతులుగ తొలి మేయరుగా ఎన్నికయ్యారు. ఆ పదవికి మూడు సార్లు ఎన్నికవుతూ వచ్చారు. ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ అధ్యక్షునిగా ఆయన ఆరేళ్ళు పదవిలో ఉండి, ఉన్నత ఆదర్శాలతో సభ్యులందరికి మన్ననలు పొందారు. మాడ పాటి దూరదృష్టి, స్వార్థ రాహిత్యం, క్రమశిక్షణ, నిర్వహణలో దక్షత వంటివి కలిగిన వ్యక్తి. అందరినీ కలుపుకు పోయే లక్షణం, ఉద్వేగం లేని స్వభావం వల్ల ఆయన అజాత శత్రువుగా నిలిచారు. రాజకీయాల్లో ఆయన మితవాది, అయినా ఆయన రాజకీయా దర్శాలను వ్యతిరేకించే కమ్యూనిస్టులు కూడా ఎంతగానో గౌరవించేవారు. శాసన మండలి అధ్యక్ష పదవీ విరమణ అనంతరం విశ్రాంతి జీవితాన్ని గడుపుతూ 1970 నవంబరు 11వ తేదీన తమ 86వ ఏటా మరణించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# మాల్దీవ్స్‌లో భారీ అగ్నిప్రమాదం

**భవనంలో చెలరేగిన మంటల్లో పదిమంది మృతి - మృతుల్లో 9మంది భారతీయులు..ఒకరు బంగ్లా వాసి**

**న్యూఢిల్లీ,నవంబర్10:** మాల్దీవ్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మల్దీవియన్ రాజధాని మేల్‌లోని ఓ భవనంలో చెలరేగిన మంటల్లో ఇప్పటి వరకు పది మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు. మృతుల్లో తొమ్మిది మంది భారతీయులు కాగా, ఒకరు బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తిగా పేర్కొన్నారు.మేలేలోని రద్దీ ప్రాంతంలో గల ఓ భవనంలో మంటలు చెలరేగినట్లు స్థానిక అధికారులు తెలిపారు. భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో వెహికల్ రిపేర్ గ్యారేజీ ఉందని.. అందులో మంటలు చెలరేగి పై అంతస్తు వరకు పాకాయని తెలిపారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 10 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బాధితుల్లో పొరుగ దేశాలకు చెందిన కార్మికులు ఉన్నట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న ÷ర్ సిబ్బంది ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు చెప్పారు. మాల్దీవుల్లో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. దేశ రాజధాని మాలేలోని ఓ బిల్డింగ్?లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో 10 మంది విదేశీ కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మంటలు వేగంగా వ్యాపించడంతో వాటిని అదుపు చేయడం ఫైర్ సిబ్బందికి ఇబ్బందిగా మారింది. మాలేలోని ఓ బిల్డింగ్ లో 10 మంది విదేశీ కార్మికులు నివాసం ఉంటున్నారు. ఉదయం ఆ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న గ్యారేజీలో ప్రమాదవశాత్తూ మంటలు అంటుకున్నాయి.



క్షణాల వ్యవధిలోనే పై అంతస్థులకు వ్యాపించాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో భవనం పై అంతస్థులో ఉన్న 10 మంది బయటకు రాలేకపోయారు. పొగ, మంట కారణంగా ప్రాణాలు వదిలారు. మృతుల్లో 9 మంది భారతీయులు ఉండగా.. ఒకరు బంగ్లాదేశీ ఉన్నారు. మంటల్ని అదుపు చేసేందుకు 4 గంటల సమయం పట్టినట్లు ఫైర్ సెక్యూరిటీ అధికారులు చెప్పారు. అగ్ని ప్రమాద ఘటన మాల్దీవుల్లో విదేశీ కార్మికుల దుర్భర పరిస్థితికి అద్దం పడుతున్నాయని ఆ దేశ ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. మాలేలో జరిగిన ఘోర అగ్ని ప్రమాద ఘటనపై ఇండియన్ హై కమిషన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

ఘటనకు సంబంధించి మాల్దీవ్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు చెప్పింది.

### ఉమ్మడి జాబితా విషయాల్లో

# కేంద్రానిదే ఆధిపత్యం

**రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసేలా ఆర్టికల్ 356**

**బిజెపి దూకుడు వ్యవహారాలపై సిపిఎం మండిపాటు**

**తిరువనంతపురం,నవంబర్10:** రాజ్యాంగం ఆర్థిక విషయాలలో యూనియన్‌కు ప్రాధాన్యత ఇచ్చింది. ఉమ్మడి జాబితాలోని విషయాల్లో కూడా రాష్ట్రాల కంటే యూనియన్‌కే ఎక్కువ పట్టు ఉంది. రాజ్యాంగంలో పేర్కొన్న విషయాలపై కేంద్రం నిర్ణయం తీసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలను రద్దుచేసి రాష్ట్రపతి పాలనను ఏర్పాటు చేసే అధికారాలను కేంద్రానికి ఇచ్చే ఆర్టికల్ 356 వంటి నిబంధనలు ఉన్నాయి. అందువల్ల, మన సమాఖ్య నిర్మాణం ఏకీకృత పక్షపాతాన్ని కలిగి ఉంది. ఇది రాష్ట్రాలకు తీవ్రమైన



పరిమితులను సృష్టించింది. దక్షిణాది రాష్ట్రాల్లో రైల్వే పథకాలకు నిధుల కేటాయింపులు వివక్ష, ఏకపక్షానికి మరొక ఉదాహరణ. అలాంటి చర్చలు జరగకుండా చూసేందుకు, రైల్వే బడ్జెట్‌ను రద్దు చేశారు. కమ్యూనిస్ట్ పార్టీ అన్ని సమయాలలో కేంద్ర, రాష్ట్ర సంబంధాల సమస్యను తీవ్రంగా తీసుకుని పోరాడుతోందని కేరళ సిఎం పినరయి విజయన్ అన్నారు. గతంలో కాంగ్రెస్ అవలంబించిన్న విధానాలను బిజెపి దూకుడుగా కొనసాగిస్తోందన్నారు. కేంద్రం-రాష్ట్ర సంబంధాలను ప్రజాస్వామ్యకరించడం వారి ఎజెండాలో లేదని మండిపడ్డారు. వారి ప్రతి చర్య కేంద్రం-రాష్ట్ర సంబంధా లను మరింత దిగజార్చిందని సిపిఎం సభలో కేరళ సిఎం పినరయ్ విజయన్ విమర్శించారు. రాష్ట్రాలకు హక్కుగా ఉన్న వాటి కోసం పోరాడేందుకు కాంగ్రెస్ సిద్ధంగా లేదన్నారు. కేరళ విషయానికి వస్తే, యుడిఎఫ్ ఎంపిలు కేరళ అభివృద్ధికి సంబంధించిన ఏ ఒక్క అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తడానికి మొగ్గు చూపడం లేదు. కేంద్రం-రాష్ట్ర సంబంధాలను ప్రజాస్వామ్యీకరించడం చాలా అవసరం అన్నారు. తద్వారా రాష్ట్రాల హక్కులు రక్షించ బడతాయి. దేశం ఐక్యత, సమగ్రతను కాపాడేలా చూసుకోవాలి. దీన్ని పరిగణ నలోకి తీసుకునే జోక్యాలు ఇప్పుడు దేశానికి అవసరం. భిన్నత్వంలో ఏకత్వమే మనబలం అని వివరించారు. సమాఖ్య వ్యవస్థను ధ్వంసం చేశారని విమర్శించారు. దేశంలోని రాష్ట్రాలహక్కులు కాలరాయబడుతున్నాయని విమర్శించారు. హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలు ఫెడరల్ పాలిటీ కోసం ముందుకు వచ్చినప్పటికీ, దేశం పాక్షిక సమాఖ్య దేశంగా ఏర్పాటు చేయబడింది. ఈ విషయంలో, రాష్ట్రాలస్వయం ప్రతిపత్తిపై దేశ ఐక్యత ఊపందుకున్న భావోద్వేగ పరిస్థితులను దేశ విభజన ఎలా సృష్టించిందనే దానిపై పరిశీలను చేశారు. 1959లో సభలో మెజారిటీ ఉన్నప్పటికీ కేరళ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంతో మన కేంద్ర-రాష్ట్ర సంబంధాల అప్రజాస్వామిక స్వభావం తెరపైకి వచ్చిందని వివరించారు. యుపిఎ 1లో వామపక్షాలు ప్రవేశపెట్టిన ఉమ్మడి కనీస కార్యక్రమంలో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి కొన్ని సిఫార్సులు చేశాం. రాష్ట్రాల రుణ భారాన్ని తగ్గించడం, వారి రుణాలపై వడ్డీని తగ్గించడం, కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను పెంచడం వంటివి ఇందులో ఉన్నాయి. అయితే, ఈ సిఫార్సులు పరిగణనలోకి తీసుకోలేదు. ఈ సిఫార్సులు 2007లో ఏర్పాటైన పుంఛీ కమిషన్ నిబంధనలలో కూడా లేవు. కేరళలోని అప్పటి ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం కూడా ప్రత్యేకించి ఆర్థిక విషయాలు, రాష్ట్రాలకు సంబంధించి కొన్ని సిఫార్సులను కమిషన్‌కు సమర్పిం చింది. కానీ రాష్ట్రానికి సంబంధించిన లా అండ్ ఆర్డర్‌ను పరిశీలించడం ద్వారా రాష్ట్రాల అధికారాలను మరింత పరిమితం చేయాలని, కేంద్ర సహాయానికి సంబంధించి రాష్ట్రాలకు మరిన్ని షరతులు విధించాలని కోరిందని పినరయ్ తెలిపారు.

# ఖతర్‌లో నిర్బంధంలో మాజీ భారత వైమానిక సిబ్బంది

**70 రోజులుగా విడుదలకు ఎదురుచూపు**

**న్యూఢిల్లీ,నవంబర్10(ప్రజామంటలు):** అరేబియన్ ద్వీపకల్ప దేశమైన ఖతర్‌లో 8 మంది మాజీ భారత వైమానిక సిబ్బంది నిర్బంధించబడ్డారు. వీరు 70 రోజులుగా నిర్బంధంలో ఉన్నప్పటికీ... ఇంకా మిస్టరీగానే వుంది. దీనిపై దోహాలోని భారత రాయబార కార్యాలయం.. అక్కడి అధికారులతో చర్చిస్తున్నట్లు సమాచారం. భారతీయ అధికారులు ఇప్పటికే రెండు పర్యాయాలు నిర్బంధానికి గల కారణాలను తెలుసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. ఇప్పటికీ దోహాలోని ఖతర్ అధికారులు కానీ, న్యూఢిల్లీలోని కతర్ కార్యాలయం కానీ ఈ కేసుపై ఏవిధమైన ప్రకటన చేయకపోవడం గమనార్హం. కాగా, నిర్బంధంలో ఉన్న 8 మంది దహ్రా కన్‌స్టలెన్సీ సర్వీసెస్ అనే ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఈ కేసుపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందర్ బాగ్చి గతవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. భారతీయులు నిర్బంధం గురించి కతర్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఆయన వివరించారు.

# గుజరాత్ అభ్యర్థుల జాబితా విడుదల

**160మందితో విడుదల చేసిన బిజెపి**

**రవీంద్రజడేజా భార్యకు టిక్కెట్ కేటాయింపు**

**గాంధీనగర్,నవంబర్10(ప్రజామంటలు):** ఈ ఏడాడి డిసెంబర్‌లో జరుగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ గురువారం 60 మందితో జాబితా విడుదలచేసింది. కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్




ఈ జాబితాను గుజరాత్ బిజెపి అధ్యక్షుడు సిఆర్ పాటిల్, కేంద్ర ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండ్‌వియా సమక్షంలో విడుదల చేశారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అహ్మదాబాద్‌లోని ఘట్లోడియా అసెంబ్లీ నుంచి పోటీ చేయనున్నారు. ఇక గుజరాత్‌లోని పటిదార్ ఉద్యమానికి నాయకత్వం వహించిన హార్దిక్ పటేల్ వీరమగమ్ నియోజకవర్గం నుంచి పోటీచేయనున్నారు. గుజరాత్‌లో 182 సభ్యుల అసెంబ్లీకి జరుగనున్న రెండు దశల ఈ ఎన్నికల డిసెంబర్ 1 నుంచి 5 వరకు జరుగనున్నాయి. ఓట్ల లెక్కింపు డిసెంబర్ 8న జరుగనున్నది. ఈసారి ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని, సీనియర్ నాయకులు భూపేంద్ర సిన్హా ఛుదసమ, నితిన్ పటేల్ పోటీచేయబోవడంలేదు. రూపాని 2016 నుంచి 2021 వరకు ముఖ్యమంత్రిగా పనిచేశారు. రివబ జడేజా (రవీంద్ర జడేజా భార్య) జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీచేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా హాజరైన ఎన్నికల కమిటీ మీటింగ్‌లో అధికార నాయకులు విస్తృత చర్చలు జరిపిన తర్వాతే అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.

# గవర్నర్ తమిళసైని రీకాల్ చేయాలి

**ప్రజాదర్బార్ పెట్టే హక్కు ఎవరిచ్చారు**

**సీపీఐ కార్యదర్శి నారాయణ డిమాండ్**

**హైదరాబాద్,నవంబర్10(ప్రజామంటలు):** గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ని వెంటనే రీకాల్ చేయాలని సీపీఐ నేత నారాయణ డిమాండ్ చేశారు. గవర్నర్ తమిళిసై రాజ్యాంగ విరుద్ధంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ప్రజాదర్బార్ పెట్టేహక్కు గవర్నర్‌కు ఎక్కడుందని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని పార్టీ



ప్రధాన కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తమిళిసై ఓ రాజకీయ నాయకురాలిగా ఉపన్యాసం ఇచ్చారని విమర్శించారు. గవర్నర్ వ్యవస్థ పనికిరాదని ఎప్పటి నుంచో చెబుతున్నామన్నారు. గవర్నర్ ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాప్రభుత్వాలు ఆమోదించిన బిల్లులకు అడ్డుపడతారా అని ప్రశ్నించారు. యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రతిపాదనను ఆపడం సరికాదని సూచించారు. గవర్నర్ ఏ అంశమైన రాష్ట్రపతికి మాత్రమే రిపోర్టు చేయాలని, ప్రధాని, హోం మంత్రులకు నివేదికలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. కేందప్రభుత్వం ప్రతిపక్షాలపై దాడులు చేయడమే పనిగా పెట్టుకున్నదని చెప్పారు. గవర్నర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నదని విమర్శించారు. ప్రధాని మోదీ ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధానిగా వచ్చి అమరావతికి శంకుస్థాపన చేశారని, ఏండ్లు గడుస్తున్నా రాజధాని నిర్మాణం ముందుకు కదలడం లేదన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మిన మోదీ.. రేపు విశాఖపట్నం వస్తున్నారని, ఆయన రాకకు నిరసనగా పట్టణ బంద్‌కు పిలుపునిస్తున్నామని, నల్ల జెండాలతో నిరసన తెలుపుతామని చెప్పారు.

# నిజాం కాలేజీ విద్యార్థులతో చర్చలు విఫలం

**ఆందోళన కొనసాగిస్తామన్న విద్యార్థి నేతలు**

**హైదరాబాద్,నవంబర్10(ప్రజామంటలు):** నిజాం కాలేజీ విద్యార్థులతో రెండోసారి జరిపిన చర్చలు కూడా విఫలమయ్యాయి. దీంతో తమ నిరసనను కొనసాగిస్తామని విద్యార్థులు స్పష్టం చేశారు. యూజీ, పీజీ విద్యార్థులకు సమానంగా హాస్టల్ కేటాయిస్తామని టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ మిట్టల్ చెప్పారు. అయితే.. తమకు వసతి గృహంలో మొత్తం గదులు కేటాయించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రతిపాదనను



కమిషనర్ నవీన్ మిట్టల్ తిరస్కరించారు. రేపటి నుండి యధావిధిగా తమ నిరసనలను కొనసాగిస్తామని విద్యార్థులు చెప్పారు. అంతకు ముందు.. హాస్టల్ సమస్య పరిష్కారం కోసం టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ మిట్టల్ తో నిజాం కాలేజీ విద్యార్థినుల చర్చలు జరిపారు. కొత్తగా నిర్మించిన హాస్టల్ లో 50 శాతం పీజీ విద్యార్థినులకు, మరో 50 శాతం యూజీ విద్యార్థినులకు కేటాయిస్తామని నవీన్ మిట్టల్ ప్రతిపాదించారు. దీంతో విద్యార్థినులు కాలేజీకి వెళ్లి మిగిలిన వారితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

తోటి విద్యార్థినులతో మాట్లాడిన అనంతరం తమ నిర్ణయాన్ని ప్రకటించారు. చర్చలు విఫలం కావడంతో రేపటి నుంచి తమ నిరసనలు కొనసాగిస్తామని చెప్పారు. నిజాం కాలేజీలో కొత్తగా నిర్మించిన గర్ల్స్ హాస్టల్ బిల్డింగ్ ను యూజీ విద్యార్థినులకు కేటాయించాలంటూ గత కొన్ని రోజులు ఆందోళన చేస్తున్నారు. మంత్రి కేటీఆర్ జోక్యంతో రంగంలోకి దిగిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో నిజాం కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ అభ్యర్థన మేరకు 10 మంది విద్యార్థినులు టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ మిట్టల్ తో సమావేశమై సమస్యపై చర్చించారు.

# ఎనిమిదేళ్లలో మోడీ ఏం చేశారు..?

- విభజన హామీలు గాలికొదిలేస్తే ఎలా..?
- అవార్డులు తప్ప నిధులు ఇవ్వని కేంద్రం
- గవర్నర్‌కు రాజకీయాలు ఎందుకు
- మీడియా సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్,నవంబర్10(ప్రజామంటలు):** తెలంగాణకు ప్రధాని మోదీ రావడాన్ని తాము తప్పుపట్టడం లేదని, అయితే ఈ ఎనిమిదేళ్లలో రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునర్విభజన చట్టంలోని హామీలు కూడా నెరవేర్చని వ్యక్తి మోదీ అని విమర్శించారు. బీజేపీ నేతలకు మాట ఇచ్చి తప్పడం అలవాటని, వివిధ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ఏమన్నాడో ఆ తర్వాత ఏ విధంగా మాట తప్పారో చూశామని గుర్తు చేశారు. పంచాయతీరాజ్ శాఖ పనితీరుకు కేంద్రం నుంచి అవార్డులు వచ్చాయి కానీ.. నిధులు రాలేవన్నారు. పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు ఇవ్వకుండా కోత విధిస్తోందని, కేంద్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల వరకు కోత విధించిందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి సైతం మోదీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకంలో లోపాలు వెతికి పట్టుకునేందుకు 18 కేంద్ర బృందాలు వచ్చాయని, ఆ బృందాలు అన్ని బాగున్నాయి ప్రశంసించాయన్నారు. అయితే, పనులకు అనుమతి తీసుకోలేదని చెప్పాయని, మొక్కలు నాటేందుకు కేంద్రం అనుమతి తీసుకోవాలా? అని ప్రశ్నించారు. తెలంగాణలో పథకాలకు కేంద్రం అడ్డుపుల్లలు వేస్తోందని, ఉపాధి హామీ పథకానికి రూ.70వేల కోట్ల కోత విధించగా.. తెలంగాణలో రూ.800 కోట్ల కోత విధించిందని ఆరోపించారు. రాష్ట్రానికి ఇంతగా మోసం చేసిన మోదీ.. ఏ మొహం పెట్టుకుని రాష్ట్రానికి వస్తున్నారన్నారు. 2014లో ప్రధాని కాకముందు ఎల్బీ స్టేడియంలో పెట్టిన సమావేశంలో మోదీ పక్కన నేనున్నానని, అప్పుడు రూ.450గా ఉన్న గ్యాస్ సిలిండర్ ధర రూ.200 చేస్తామని హామీ ఇచ్చారని.. ప్రధాని అయ్యాక రూ.1200 వరకు పెంచారన్నారు. అన్ని హామీల విషయంలో మోదీది ఇదే వైఖరని విమర్శించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కోసం గతంలో ధర్నా చేసిన బీజేపీ కిషన్ రెడ్డి ఇప్పుడు సాధ్యం కాదంటారా? అని ప్రశ్నించారు. గిరిజన విశ్వ విద్యాలయం విషయంలోనూ బీజేపీది మోస పూరిత వైఖరి అని మండిపడ్డారు. మునుగోడులో బీజేపీకి ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని, కేసీఆర్‌ను వేరే రాష్ట్రాలకు తిరగనివ్వొద్దని బీజేపీ కుట్రపన్ని కక్ష గట్టిందని ఆరోపించారు. తెలంగాణను బీజేపీ అన్ని రకాలుగా వేధిస్తోందని, ఎమ్మెల్యేలకు ఎర కేసులో బీజేపీకి సంబంధం లేకుంటే సిట్ వద్దని హైకోర్టుకు ఎందుకు వెళ్లారని నిలదీశారు. మోదీపై బాధితులుగా ఉన్న ప్రజలే గళమెత్తుతారని, ఆయన పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని.. వారే తిరగబడుతారన్నారు. గవర్నర్.. గవర్నర్‌లా ఉండాలని, రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు.



# జాక్వెలిన్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదు

**ఇడికి పటియాల కోర్టు ప్రశ్నలు**



**న్యూఢిల్లీ,నవంబర్10(ప్రజామంటలు):** రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలీవుడ్ హీరోయిన్ జాక్వెలిన్ ఫెర్నాండేజ్ సులభంగా దేశం దాటగలదని కోర్టు వెల్లడించింది. ఆమెను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. జాక్వెలిన్ బెయిల్ పిటీషన్ పై ఢిల్లీ పటియాలా హౌస్ కోర్టులో విచారణ జరిగింది. ఆమెకు బెయిల్‌ను వ్యతిరేకిస్తూ దర్యాప్తు సంస్థలు వాదించారు. అయితే ఆమెను ఇప్పటివరకూ ఎందుకు అరెస్ట్ చేయలేదని కోర్టు ప్రశ్నించింది. ఎల్ఓసీ జారీ చేసినప్పటికీ జాక్వెలిన్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదని కోర్టు ప్రశ్నించింది. ఇతర నిందితులు జైల్లో ఉన్నారు.. జాక్వెలిన్ విషయంలో ఎందుకు బెయిల్ కు అంగీకరించారని ఈడీని కోర్టు ప్రశ్నించారు. జాక్వెలిన్ బెయిల్ పిటీషన్ పై నేడు కోర్టు తీర్పును ఇవ్వనుంది. జాక్వెలిన్ కు ఇప్పటికే కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జాక్వెలిన్ దేశం దాటి వెళ్లేందుకు ప్రయత్నించారని.. ఆమె విచారణకు సహకరించడం లేదని ఈడీ వాదిస్తోంది. ఈ కారణాలతోనే ఆమె బెయిల్ పిటీషన్ ను వ్యతిరేకించింది. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ కోసం జాక్వెలిన్ ఫెర్నాండెజ్ దరఖాస్తును ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ వ్యతిరేకించింది. జాక్వెలిన్ తన సెల్ ఫోన్ నుండి డేటాను తొలగించడం ద్వారా విచారణ సమయంలో సాక్ష్యాలను తారుమారు చేసిందని ఈడీ ఆరోపించింది. జాక్వెలిన్ దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నించిందని అయితే ఆమె పేరు 'లుకౌట్ సర్క్యులర్'లో ఉన్నందున అది చేయలేకపోయిందని ఈడీ ఆరోపించింది ఇది భారతదేశం నుండి పారిపోవాలనుకునే వ్యక్తుల జాబితాలో జాక్వెలిన్ పేరు ఉండడంతోనే ఆమెకు సాధ్యపడలేదని వివరించింది.

ఈడీ లేవనెత్తిన మరో పాయింట్లో ఈ కేసులో ఇతర నిందితులతో ముఖాముఖి కూర్చున్నప్పుడు జాక్వెలిన్ విచారణకు సహకరించలేదని ఆరోపించారు. ఫోర్టిస్ హెల్త్‌కేర్ మాజీ ప్రమోటర్ శివిందర్ మోహన్ సింగ్ భార్య అదితి సింగ్తో సహా పలువురిని డబ్బు కోసం మోసం చేసి జైలుకెళ్లిన సుఖేష్ చంద్రశేఖర్ నుంచి జాక్వెలిన్ నోరా ఫతేహిలు లగ్జరీ కార్లు మరియు అనేక ఇతర ఖరీదైన బహుమతులు అందుకున్నారని ఈడీ ఇప్పటికే చెప్పిన విషయం తెలిసిందే. సుకేష్ చంద్రశేఖర్ తన లాయర్ ద్వారా జాక్వెలిన్ తప్పు లేదని ఈడీకి లేఖ పంపారు. ఆ బహుమతులను స్వీకరించడం ఆమె తప్పు కాదని అలాగే ఆ బహుమతుల కోసం ఖర్చు చేసే ప్రతి పైసా చట్టబద్ధమైన ఆదాయ వనరుల ద్వారా తాను సంపాదించానని సుకేష్ చెప్పాడు. మనీలాండరింగ్ కేసులో జాక్వెలిన్ను నిందితురాలిగా చేర్చడం చాలా చాలా అదృష్టమని సుకేష్ రాశాడు. మేము ఒక సంబంధంలో ఉన్నామని.. నేను ఆమెకు ఆమె కుటుంబానికి బహుమతులు ఇచ్చినట్లయితే వారి తప్పు ఏమిటి... ఆమెను ప్రేమించడం .. ఆమెకు అండగా నిలవడం తప్ప ఆమె నన్ను ఎన్నడూ ఏమీ అడగలేదని సుఖేష్ ఈడీకి కోర్టుకు విన్నవించారు. ఈరోజు బెయిల్ పిటీషన్ సందర్భంగా ప్రశ్నలు సంధించిన కోర్టు రేపు బెయిల్ పిటీషన్ పై తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. దీంతో జాక్వెలిన్ బెయిల్ రద్దు అవుతుందా? లేదా ఇస్తారా? అన్నది ఆసక్తి రేపుతోంది.

# మోడీ పర్యటనపై కావాలనే రాజకీయం

**బిజెపి ఎదుగుదలను ఓర్వలేకపోతున్న టీఆర్ఎస్**

**నిజామబాద్ ఎంపి అర్వింద్ మండిపాటు**

**నిజామాబాద్,నవంబర్10 (ప్రజామంటలు):** ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనను టీఆర్ఎస్ కావాలనే రాజకీయం చేస్తోందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ప్రధాని మోడీకి కనపడ కుండా తప్పించుకునేందుకే సీఎం కేసీఆర్ మరోసారి కావాలనే ఢిల్లీకి వెళ్తున్నట్లు ఉందన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలను చూసి టీఆర్ఎస్ పార్టీకి భయం పట్టుకుందని చెప్పారు. మునుగోడులో నైతికంగా బీజేపీనే గెలిచిందన్నారు.



మునుగోడు ఉప ఎన్నికతో దక్షిణ తెలంగాణలో బీజేపీ పార్టీ బలోపేతానికి మంచి అవకాశం దొరికిందని చెప్పారు. మునుగోడులో విచ్చలవిడిగా మద్యం, డబ్బులు పంపిణీ చేసి టీఆర్ఎస్ గెలిచిందన్నారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా.. మంత్రి ప్రశాంత్ రెడ్డి జిల్లాను పట్టించు కోకుండా అక్కడే తిష్టవేశారని మండిపడ్డారు. నిజామాబాద్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ అర్వింద్ టీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఎంపీ అర్వింద్ డిమాండ్ చేశారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జీల బడ్జెట్ పూర్తిగా కేంద్రానిదే అని చెప్పారు. గోవింద్ పేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జి వచ్చే నెలలో ప్రారంభమవు తుందన్నారు. అప్రోచ్ రోడ్ల పనులను వేగవంతం చేయాలని మంత్రి ప్రశాంత్ రెడ్డిని కోరారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. బీజేపీకి సంబంధం లేదు ఎజామాబాద్ పార్లమెంటు పరిధిలో బీజేపీ పార్టీ కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఎంపీ అర్వింద్ చెప్పారు. గడప గడపకు బీజేపీ నినాదంతో గ్రామాల్లోనూ పర్యటిస్తామన్నారు. టీఆర్ఎస్ వైఫల్యాలు, ప్రజా సమస్యలపై ప్రచారం చేస్తామన్నారు. జిల్లాలో బీజేపీ నేతలు, కార్యకర్తలందరూ కలిసే ఉన్నారని చెప్పారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని చెప్పారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు అంశంలో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

## కోయంబత్తూర్ కారు బ్లాస్ట్ కేసులో

# విచారణ వేగవంతం

**తమిళనాడు వ్యాప్తంగా 45చోట్ల ఏకకాలంలో సోదాలు**

**చెన్నై,నవంబర్10(ప్రజామంటలు):** కోయంబత్తూర్ కారు బ్లాస్ట్ కేసులో విచారణ వేగవంతమైంది.. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ తమిళనాడు వ్యాప్తంగా దర్యాప్తు ముమ్మరం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఐఏ అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు. ..ఏకకాలంలో 45 ప్రాంతాల్లో సోదాలు చేపట్టింది..ఉగ్ర కుట్రకు సంబంధించిన కేసులో ఇప్పటికే అరస్టైన ఆరుగురిని సెషన్స్ కోర్టులో హాజరుపరిచారు. ఇక మరికొన్ని ప్రాంతాల్లో ఔఎం అధికారులు పలువురిని ప్రశ్నిస్తున్నారు. అక్టోబర్ 23వ తేదీన కోయంబత్తూరు ఉక్కడం ఈశ్వరన్ టెంపుల్ స్ట్రీట్‌లోని సంగమేశ్వరర్ టెంపుల్ గేటు వద్ద కారు పేలిపోయింది. కారు నడుపుతున్న జేమీసా ముబిన్ నుజ్జునుజ్జు అయింది. ఈ ఘటన తమిళనాడు వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో ఒకరు చనిపోగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. అయితే పేలుడు సంభవించిన ప్రాంతంలో బేరింగ్ బాల్స్, గాజుపెంకులు, అల్యూమినియం మేకులు కనిపించడంతో అనుమానాలకు తావిచ్చింది. ఈ పేలుడులో ఉగ్రకోణం ఉందని పోలీసులు నిర్ధారించారు. దీంతో అదేనెల 27న రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును ఎన్ఐఏకి అప్పగించింది. అలాగే, ఈ కారు బాంబు పేలుడుకు సంబంధించి ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేసి, ఉఖం చట్టం కింద జైలులో పెట్టారు. ఈ నేపథ్యంలో ఎన్ఐఏ కేసును టేకప్ చేసింది. ఈ కారు సిలిండర్ పేలుడు ఘటనకు సంబంధించి తమిళనాడులోని పలు ప్రాంతాల్లో అనుమానితుల ఇళ్లలో ఎప్పటికప్పుడు సోదాలు చేస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా



తమిళనాడు వ్యాప్తంగా 45 చోట్ల ఎన్ఐఏ అధికారులు ఏకకాలంలో దాడులకు దిగారు. చెన్నైలోని పుదుప్పేట్, పెరంబూర్, జమాలియా, మన్నాడి, కోయంబత్తూరు ఫోర్ట్ మేడు, ఉక్కడం, పొన్విజా నగర్, రత్నపురి సహా 20కి పైగా ప్రాంతాల్లో ఉదయం నుంచి తనిఖీలు చేపట్టారు.. కొత్తమేడు ప్రాంతంలో సనోబర్ ఇంటిపై ఎన్ఐఏ అధికారులు దాడులు చేశారు. సోదాలు కొనసాగుతున్నందున ఈ ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. చెన్నై, కొచ్చికి చెందిన ఎన్ఐఏ అధికారులు కోయంబత్తూరులో పర్యటించడం గమనార్హం.

# 12న ప్రధాని సభను విజయవంతం చేయండి

**బిజెపి నేత వివేక్ పిలుపు**

**మంచిర్యాల,నవంబర్10(ప్రజామంటలు):** రామగుండంలోని ఎన్టీపీసీ గ్రౌండ్‌లో ఈ నెల 12న జరగనున్న ప్రధాని నరేంద్రమోడీ సభను విజయవంతం చేయాలని బీజేపీ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. రామకృష్ణాపూర్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సభ ఏర్పాట్లుకు సంబంధించి స్థానిక నేతలతో చర్చించారు. సభ విజయవంతం చేసేందుకు అనుసరించాల్సిన



వ్యూహాలపై సలహాలు సూచనలు ఇచ్చారు. అంతకు ముందు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సంబంధించిన కరపత్రాలను వివేక్ వెంకటస్వామి విడుదల చేశారు. బెల్లంపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ నెల 12న రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని ప్రధాని నరేంద్రమోడీ జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం ఎన్టీపీసీ మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో సభ ఏర్పాట్లను వివేక్ వెంకటస్వామి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. నిన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి భగవంత్ ఖుబాతో కలిసి ఆయన సభాస్థలిని పరిశీలించారు.

# ప్రధాని మోడీ రాకను అడ్డుకుంటాం

**ఉత్పత్తి ప్రారంభించిన ఫ్యాక్టరీని ఎలా ప్రారంభిస్తారు**

**మీడియా సమావేశంలో లెఫ్ట్ నేతల వెల్లడి**

**పెద్దపల్లి,నవంబర్10(ప్రజామంటలు):** విభజన హామీలు నెరవేర్చకుండా రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోదీ రాకను అడ్డుకుంటామని వామపక్ష పార్టీలు వెల్లడించాయి. గురువారం సీపీఐ, సీపీఐఎం, సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ, ఎన్ఐపీ ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని భాస్కరరావు భవన్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కీలక తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. రాజన్న తదితరులు మాట్లాడారు. ఆర్ఎఫ్‌సీఎల్‌లో యూరియా ఉత్పత్తి ప్రారంభమై ఏడాది గడిచిపోయిందని, దానిని పునః ప్రారంభానికి రావడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. భారీ పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు విక్రయానికి పూనుకున్న కేంద్రంలోని మోదీ సర్కార్ ఎత్తుగడలను తిప్పికొడతామని హెచ్చరించారు. కేంద్రం ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. మోదీ రాకను వామపక్షాల ఆధ్వర్యంలో అడ్డుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్ అధ్యక్షత వహించగా సీపీఐఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామాచారి, ఎన్ఐపీ పార్టీ అధ్యక్షులు జేవి రాజు, వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు మధ్యల దినేశ్, తాళ్లపల్లి మల్లయ్య, ఈదునూరి నరేశ్, శనిగరపు చంద్రశేఖర్, మార్క్యాపూర్ సూర్య , ఎం ఏ గౌస్, ఆరెపల్లి మానస్ కుమార్, విజయ్, ఓదెమ్మ పాల్గొన్నారు.



## మహాత్మాగాంధీ విగ్రహాన్ని
# ఆవిష్కరించిన ఎమ్మెల్యే


**మెట్ పల్లి నవంబర్ 10 (ప్రజామంటలు):** మెట్ పల్లి పట్టణంలోని సాయికృష్ణ కూడలివద్ద ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని గురువారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



ఆవిష్కరించారు. మహాజన్ నర్సింలు విగ్రహ దాత గా ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు కేకు కట్ చేయంచి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘానికి ఎప్పుడు ఏ అవసరం ఉన్న నన్ను సంప్రదించవచ్చని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కోట సుమన్, మడిశెట్టి ప్రభాకర్, వెలగందుల తిరుపతి, పుల్లూరి నవీన్, బండారి ప్రసాద్, బండారి గోపి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలకు 'ఎస్.టి.' హెూదా
# పునరుద్ధరణకై రిలే నిరాహార దీక్ష

**జగిత్యాల, నవంబర్ 10 (ప్రజా మంటలు)** ఐక్య కార్యాచరణ కమిటి పిలుపు మేరకు వాల్మీకి, బోయలకు ఎస్టి హెూదా పునరుద్ధరణకై " రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని కాని ఇప్పటి కూడా అమలు కాలేదని అందుకుగాను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం వద్ద గురువారం జిల్లా వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



చేపట్టారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... వచ్చే విద్యా సంవత్సరం గాను ఉద్యోగ నియామకాల అన్నింటిలో కుడా తప్పకుండా గిరిజన హెూదా లభిస్తుంది. నాకు విశ్వాసం ఉన్నది, మీరు సరియైన సమయంలో ఈ అంశాన్ని లేవనెత్తుతున్నారని అన్నారు. వాల్మీకి బోయలకు ఎస్.టి. హెూదా పునరుద్ధరణకై ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని అన్నారు. ఈ రిలే దీక్షలో వాల్మీకి బోయల సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని
# సందర్శించిన ఈఓ, మారుతి

**కొడిమ్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయమునకు నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయమునకు బదిలీ పై వచ్చిన నూతన కార్యనిర్వాహణాధికారి (ఈఓ) ఎండపల్లి మారుతి మన ఆలయమును విచ్చేసి పనులను పరిశీలించడం జరిగింది. కమిటీ సభ్యులు ఈఓ ను సాధరంగా



ఆహ్వానించి తదుపరి అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి మంగళ శాసనములు అందించడం జరిగింది. నిర్మాణ కమిటీ సభ్యులు ఈఓ ను సన్మానించడం జరిగింది. ఈఓ ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మరియు ఆలయ నిర్మాణ కమిటీ పాల్గొనడం జరిగింది.

## మేరు సంఘం నూతన కార్యవర్గ
# ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం

**కొడిమ్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** ఆదివారం 13-11-2022 జగిత్యాలలో జరిగే కార్యక్రమానికి కొడిమ్యాల మేరు సంఘం సభ్యులకు నూతనంగా ఎన్నికైన జగిత్యాల మేరు సంఘ సభ్యులు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ



కార్యక్రమంలో జగిత్యాల మేర సంఘ నూతన అధ్యక్షులు మాడిశెట్టి మల్లేశం మేరు, రాగిల్ల నారాయణ మేరు, రాపర్తి గణేష్ మేరు , మరియు గట్ల రమేష్ మేరు (మాజీ అధ్యక్షులు), గట్ల రాధా కిషన్ (మాజీ ప్రధాన కార్యదర్శి) మరియు కొడిమ్యాల మేరు సంఘ అధ్యక్షులు దీకొండ గంగాధర్ మేరు, ఉపాధ్యక్షులు సోమ నర్సయ్య మేరు సంఘ సభ్యులు దీకొండ గంగాధర్ మేరు, దీకొండ గంగాధర్ మేరు(డిజిఆర్) దీకొండ గంగారం మేరు, దీకొండ రాజేందర్ మేరు, రాపర్తి జనార్ధన్ మేరు, దీకొండ రమేష్, దీకొండ స్వామి మేరు, దీకొండ భాస్కర్ మేరు, దీకొండ గణేష్ మేరు, రాపర్తి అశోక్ మేరు పాల్గొన్నారు.

## ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని
# ఇవ్వలేని ప్రధాని మోదీ దేశ ప్రజలను క్షమాపణ కోరాలి

**పాలకుర్తి నవంబర్ 10 (ప్రజామంటలు):** బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 2014 లో మోడీ ఇచ్చిన హామీ ఏమైందని కే.యు. జె.ఎ.సి వైస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సమితి యువజన నల్లజెండాలతో నిరసన తెలిపాలని అన్నారు. తెలంగాణలో ఐటిఐఆర్ ప్రాజెక్టును రద్దు చేసినందుకు తెలంగాణ సమాజానికి మోడీ క్షమాపణ చెప్పాలని అన్నారు. గిరిజన యూనివర్సిటీ నెలకొల్పుతామని హామీ ఇచ్చి మరిచిన



నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. పాలకుర్తీ లోని తెరాస మండల కార్యాలయంలో తెరాస విద్యార్థీ, యువత సమావేశంలో ఆయన మాట్లాడూతూ విభజన చట్టంలో ఉన్న ఐఐటి, ట్రిపుల్ ఐటీ వంటి విద్యాసంస్థలను స్థాపించకుండా, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు, విద్యార్థి రైతు వ్యతిరేక ప్రధాని మోడీ ఈ నెల 12 న రామగుండం విచ్చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ఐక్యకార్యాచరణ విద్యార్థి సంఘాల పిలుపు మేరకు విద్యార్థి,యువత మోడీకి తెలంగాణ ప్రజల చేతిలో గుణపాఠం తప్పదు అన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని మోడీ పర్యటనలోపు ప్రకటన చేయాలని లేనట్లయితే ప్రధాని మోదీ పర్యటనను టిఆర్ఎస్ యువజన సమితి పక్షాన అడ్డుకుంటామన్నారు, ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం యువజన, టిఆర్ఎస్వి, సోషల్ మీడియా నాయకులు జోగు కుమార్, మారడోజు సంతోష్ కోడం సాయిరాం, జోగు కృష్ణ, కె. వేంకటేష్, వంగాల భాస్కర్, అశోక్, సునిల్, హరిష్, లతో పాటు పాల్గొన్నారు.

# ఈడీ, ఐటీ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాను

- **కష్టాలలో ఉన్న, నష్టాల బారినపడిన గ్రానైట్ పరిశ్రమ**
- **ఆదుకోవాల్సిందిగా ప్రధాని మోడీ కి విజ్ఞప్తి చేసిన ఎం.పీ. రవిచంద్ర**

**హైదరాబాద్ నవంబర్ 10 (ప్రజామంటలు):** గ్రానైట్ కంపెనీల కార్యాలయాలపై ఈడీ, ఐటీలు జరిపిన దాడులను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు.తన కుటుంబ సభ్యులు, దగ్గరి బంధువు గంగుల కుటుంబానికి సంబంధించిన గాయత్రి, శ్వేత గ్రానైట్ కంపెనీలపై ఈడీ, ఐటీలు దాడులకు దిగడం శోచనీయమన్నారు. వాస్తవంగా ఈ పరిశ్రమతో కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని, తమకు ఎటువంటి రాయితీలు ఇవ్వలేదని, ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి మాత్రమే వస్తుందని వివరించారు. కరోనా మహమ్మారి కారణంగా మార్కెట్ దారుణంగా దెబ్బతిని గ్రానైట్ పరిశ్రమ తీవ్ర కష్టాలలో ఉందని, నష్టాల బారిన పడిందని తనను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ రవిచంద్ర చెప్పారు.ఈ పరిశ్రమలో జీరో వ్యాపారం అనే మాటే లేదని, పారదర్శకతతో, నిజాయితీగా వ్యాపారం



చేస్తున్నామని తెలిపారు.ఈడీ,ఐటీ అధికారులు జరిపే విచారణకు తాము పూర్తి సహకారం అందిస్తామని,24గంటలు అందుబాటులో ఉంటామని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.వందల మందికి ఉద్యోగాలిచ్చి, వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న, 75%శాతం నష్టాల బారినపడి ఇబ్బందులు పడుతున్న గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాల్సిందిగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి రవిచంద్ర విజ్ఞప్తి చేశారు.

# ఛ్కైతన్యవంతంగా ఉంటేనే గుర్తింపు

**హైదరాబాద్ నవంబర్ 10 (ప్రజామంటలు):** ఎస్విఏకే యూట్యూబ్ ఛానెల్ ఆవిష్కరణ సభలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు. ఏ సామాజిక వర్గమైన చైతన్యవంతంగా ఉండి, హక్కుల సాధనకు కృషి చేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డా? వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. ఆత్మన్యూనత భావం వదిలి, ఆత్మగౌరవంతో బతకడం నేర్చుకున్నప్పుడే ప్రగతిసాధ్యం అని డా. వకుళాభరణం అన్నారు. నగరంలోని అబిడ్స్‌లో సూర్యలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన సూర్యవంశి ఆరె కటిక (ఎస్‌విఏకే) యూట్యూబ్ ఛానెల్ ఆరంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డా. వకుళాభరణం పాల్గొని యూట్యూబ్ ఛానెల్‌ను ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. ఛానెల్ అధినేత జె.జగదీష్, ఆరెకటిక కుల సంఘ ప్రతినిధులు విఠల్‌రావు, దుర్గాజీ, శివలాల్‌బాబా, సామాజికవేత్తలు దయానందరావు డా? బాలకృష్ణ ప్రముఖ న్యాయవాది శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ఆరెకటిక కులస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డా. వకుళాభరణం ప్రసంగిస్తూ....ఆరెకటిక కులస్తుల నిమిత్తం ప్రత్యేకంగా




యూట్యూబ్ ఛానెల్‌ను ఆరంభించడం గొప్ప విషయం అన్నారు. సమాజంలో ఈ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి పరిష్కార మార్గాలు, ప్రభుత్వాలకు నివేదించడంలో ఈ యూట్యూబ్ ఛానెల్ ఎంతగానో, ఈ వర్గాల ప్రజలకు ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని బీసీకులాలు ఈ దిశగా తమ కార్యచరణను కొనసాగించాలని సూచించారు.

# కెనాల్ బ్రిడ్జి పై పగుళ్లు తేలిన సలాకలు

- **బ్రిడ్జి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయపడుతున్న బాట సార్లు**

**చిగురుమామిడి నవంబర్ 10 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలో తోటపల్లి లింకు కెనాల్ నుండి ఓగులాపూర్ గౌరవెల్లి జంక్షన్ గేట్ల నుండి ఇందుర్తి మీదుగా తీసిన కుడికాలువ పై గత సంవత్సరం ఇందుర్తి నుండి నవాబుపేట రోడ్డులో నిర్మించిన బ్రిడ్జి నాసిరకంతో నిర్మించడంతో పగుళ్ల తో బ్రిడ్జి రోడ్డుపై సైతం సిమెంటు కంకర పోయి సలాంకలతో రోడ్డుపై కనబడుతుంది అలాగే మరొక బ్రిడ్జి ఇందుర్తి నుండి గాగిరెడ్డి పల్లి రోడ్డుపై బ్రిడ్జి సైతం ఇలాగే పగుళ్ళు పారి ఎప్పుడు కూలుతుందో ఏం ప్రమాదం జరుగుతుందో అని బాటసారులు భయందోళనకు గురవుతున్నారు కొన్ని సంవత్సరాలపాటు పకడ్బందీగా నిర్మించే బ్రిడ్జిలు నాసిరకంగా కట్టడంతో సంవత్సర కాలంలోనే కూలిపోవడానికి ఇలా ప్రమాదం జరిగేందుకు కారణం అవడంతో సంబంధిత అధికారులు దగ్గరుండి కాంట్రాక్టర్లచే బ్రిడ్జిలు పటిష్టంగా నిర్మించకపోవడంతో బ్రిడ్జిలు ప్రమాదానికి కారణం ఇలా భయంతో బిక్కుబిక్కుమంటు ప్రతిరోజు వేలాది మంది ప్రజలు వందలాది వాహనాలు ఈ బ్రిడ్జి పై ఎప్పుడు ఏం జరుగుతుందో అని ప్రాణాన్ని అరిచేతిలో పెట్టుకొని బ్రిడ్జిల పై నుండి పోవాల్సి వస్తుంది నిత్యం బ్రిడ్జి పై నుండి వెళ్లే రైతులు స్కూల్ పిల్లలు ఇప్పటికైనా సంబంధిత అధికారులు



కాంట్రాక్ట్ వచ్చి బ్రిడ్జిలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఏదైనా ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యులని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## స్వామి వారి కళ్యాణం, అన్నదానం

**గొల్లపల్లి నవంబర్ 10 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం లోని బిబిరాజ్ పల్లే గ్రామంలో నిర్మాణం అయిన శ్రీ వెంకటేశ్వర పద్మావతి అలివేలు మంగ స్వామి వారి ఆలయం రెండవ వార్షిక శుభ సందర్భంగా ఈ రోజున స్వామీ వారి కళ్యాణం అలాగే భక్తులకు అన్నదానం చేశారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ పూజారి శివ శంకర వర ప్రసాద్ జగిత్యాల విషు శర్మ వారి బృందంచే కార్య క్రమాలు నిర్వహించారు. శ్రీరాములపల్లె, బిబి రాజ్ పల్లే రెండు గ్రామాల ప్రజలు పాల్గొనారు ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు తాంద్ర ఆత్మ చరణ్ రావు ప్రసన్న మరియు తాంద్ర వంశీయులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బోధన రుసుములు వెంటనే విడుదలకై
# ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

**జగిత్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** అనంతరం ఆర్డీవో కార్యాలయంలో బీసీ విద్యార్థుల ఎదుర్కొంట సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బి.సి. సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజల రమేష్






మాట్లాడుతూ.... విద్యార్థులకు గత రెండు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు 8 వేల కోట్లు వెంటనే చెల్లించాలని, కాలేజీ విద్యార్థులకు సంవత్సరానికి 20వేల స్కాలర్షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలని, ఇంటర్మీడియట్ కోర్సులు చదవే విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ 1800వందల నుండి 15 వేలకు పెంచాలని మొత్తం ప్రభుత్వం మే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలేజీ హాస్టల్ విద్యార్థుల మేస్చార్జిలను నెలకు 1500 నుండి 3 వేలకు, పాఠశాల ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ విద్యార్థులు మేస్ చార్జీలు నెలకు 1100 నుండి 2000 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సర్కారు బీసీ విద్యార్థులకు సకాలంలో పెండింగ్ ఫీజులు మరియు స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడుతామని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు గుంటి గంగారాం, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు తిరుపురం రామచందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కవి నిమ్మ జయపాల్ రెడ్డికి పితృవియోగం
## జనగామ కవుల పరామర్శ

**జనగామ నవంబర్ 10 (ప్రజామంటలు):** జరసం కవి, తెలంగాణ వికాస సమితి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ జయపాల్ రెడ్డి తండ్రి నిమ్మ రాజారెడ్డి ఇటీవల మృతి చెందగా జనగామ కవులు స్వగ్రామం జనగామ జిల్లా నర్మెట్ట మండలం వెల్దండకు గురువారం వెళ్ళి పరమర్శించారు. కుమారులు నిమ్మ



వాసుదేవ రెడ్డి, నిమ్మ జైపాల్ రెడ్డి లను కలిసి ప్రగాఢమైన సానుభూతి ప్రకటించారు. పరామర్శించిన వారిలో చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, జనగామ రచయితల సంఘం (జరసం) అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, జరసం గౌరవ అధ్యక్షులు పొట్లబత్తిని భాస్కర్, జి.వై. గిరి పౌండేషన్, చైర్మన్ జి. కృష్ణ, తెలంగాణ వికాస సమితి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, తెలంగాణ వికాస సమితి జనగామ జిల్లా అధ్యక్షులు పానుగంటి రామమూర్తి, తెలంగాణ వికాస సమితి జిల్లా కోఆర్డినేటర్ వాంకుడోతు బికోజి, గొలుసుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో కల్వకుంట్ల
# విద్యాసాగర్ రావు జన్మదిన వేడుకలు

**కొడిమ్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో గురువారం టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కోరుట్ల శాసనసభ్యులు, జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తిరుమల



తిరుపతి దేవస్థానం బోర్డు డైరెక్టర్, ఖాదీ బోర్డ్ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొడిమ్యాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ప్రైవేటు ప్రథమ చికిత్స కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.... కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 70వ జన్మదిన వేడుకలు అలాగే రాజకీయ జీవితం ప్రారంభించి 25 ఏళ్లు ప్రస్థానం సందర్భంగా, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, ఎంపిటిసి సామల లక్ష్మణ్, రైతుబంధు మండలాధ్యక్షులు అంకం రాజేశం, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, తెరాస నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కోలాపురం రమేష్, బైరి వెంకటి, అబ్దుల్ శుఖూర్, గుంటి తిరుపతి, కాయిత రాజు, మొగిలి రాకేష్, రాగి రఘునందన్, పర్లపల్లి భాస్కర్, సుంకే నరేష్, బొడ్డు మహేష్, ఈదూరి మహేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కథలాపూర్, నవంబర్ 10 (ప్రజామంటలు) :** మండలంలో కథలాపూర్, బొమ్మెన సబ్ స్టేషన్ పరిధిలోని సిరికొండ, దులూరు, తక్కళ్లపెల్లి, దుంపెట, పోసనిపేట గ్రామాల్లో శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని విద్యుత్‌శాఖ ఏఈ జమీల్ పాషా తెలిపారు. 132/33 కె.వి. సబ్ స్టేషన్లల్లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా, రైతు ఏలేటి చుక్కరెడ్డి మృతి



**గొల్లపల్లి నవంబర్ 10 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో ధాన్యం తీసుకురావడానికి పొలం వద్దకు ట్రాక్టర్ లో వెళుతుండగా అదుపు తప్పి బోల్తా పడగా ఏలేటి చుక్కరెడ్డి (40) అనే రైతు మృతి చెందాడు. పెద్దగుట్ట వెనుక ప్రాంతంలో పొలం వద్దకు వెళుతుండగా కోతులు అడ్డుగా రావడంతో వాటిని తప్పించబోయి రాళ్ళ గోడపైకి వెళ్లడంతో బోల్తా పడగా చుక్క రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య, తల్లి ఉన్నారు.

### సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా

# జాగ్రత్తలకై అవగాహన సదస్సు

**ఎల్కతుర్తి నవంబర్ 10 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి బస్టాండ్ కూడలి వద్ద సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించిన ఎల్కతుర్తి ఎస్ఐ జక్కుల పరమేష్ తెలియని



ఫోన్ నెంబర్లు ఈమెయిల్ మెసేజ్ లతో జాగ్రత్త ఉండండి బ్యాంకు సిబ్బంది లేదా కస్టమర్ కేర్ అని వచ్చే కాల్స్ కి మీ క్రెడిట్ కార్డు ఏటీఎం కార్డు వివరాలు చెప్పకండి గుర్తు తెలియని లింకులను ఓపెన్ చేయకండి మీకు మెసేజ్ ద్వారా వచ్చే లింకులో మీ కార్డు వివరాలు నెట్ బ్యాంకింగ్ వివరాలు ఎంటర్ చేయకండి ఎలాంటి బ్యాంకు రిమోట్ యాక్సిస్ యాప్ లను ఇన్స్టాల్ చేయకండి సైబర్ నేరాల పట్ల ఫిర్యాదుల కోసం 1930 కి కాల్ చేయండి. ఎంతో చాలా చక్కగా నేరాల గురించి వివరించారు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇందులో కానిస్టేబుల్ బక్కయ్య, వలి, సోమేశ్వర్ నాయక్, హెూంగార్డు రాజు తదితరులు పాల్గొన్నారు.



హై కోర్టు ఏజీపీగా నియామకమైన కరీంనగర్ కు చెందిన న్యాయవాది పూసాల సాయిరాం ( మున్నా) ను భారత సహకార సేవ పోరం చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సంఘ సభ్యులు శర్మ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎల్కతుర్తి సి.ఐ. శ్రీనివాస్

**భీమదేవరపల్లి నవంబర్ 10 (ప్రజామంటలు):** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్ సూచించారు. రత్నగిరి గ్రామంలో జరిగిన అవగాహనా సధస్సులో సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ, ఫోర్ జి



ల పట్ల వేరువేరుగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆన్లైన్ మోసాలు, ఓటిపి, కోన్ బనేగ కరోడ్పతి, ఇన్సూరెన్స్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వంగర ఎస్సై మౌనిక రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, అతి వేగంగా వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు మత్తు పానీయాలు సేవించరాదని, సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. గుట్కా, గంజాయి, గుడుంబా, గ్యాంబ్లింగ్ నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాలను, 4జీని అధిగమించి విద్యార్థినిలు విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలతో పాటు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేతల ఇళ్లపై ఈడి, ఐటి దాడులు సరికాదు

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రెస్ మీట్ నిర్వహించి కేంద్ర ప్రభుత్వం ఈడిఐటి



దాడులను చేయడాన్నితప్పుపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో ఎన్నో సంక్షేమ కార్ర్యమాలు చేపడుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి పార్టీ దేశం లో అధికారంలో ఉన్న ప్రతిపక్షా పార్టీల ప్రభుత్వములను కూల్చింది. తెలంగాణ రాష్ట్రం కి రావాల్సిన నిధులు ఇవ్వకుండా రాష్ట్రాన్ని ఇబ్బందుల కు గురి చేస్తుంది. తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వాన్ని కూల్చడానికి ఎమ్మెల్యే ల ను కొనుగోలు చేసే ప్రయత్నం చేశారు. తెలంగాణ రాష్ట్రం లో కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా ఈడి, ఐటి దాడులు చేపిస్తు నాయకులను ఇబ్బందులకు గురిచేస్తుంది. మంత్రి గంగుల కమలాకర్ ఇంటి పై, వ్యాపార భాగస్వాముల ఇండ్ల పైనను ఈడి, ఐటి దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. దేశంలో బలంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంను అస్థిరపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం ఎమ్మెల్యే లను కొనుగోలు చేసే ప్రయత్నం చేసింది.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**జగిత్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో జిల్లా మున్నూరు కాపు సంఘము వారి ఆధ్వర్యంలో మున్నూరు కాపు ముద్దుబిడ్డలు రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు పౌర సరాపరాల శాఖ మాత్యులు గంగుల కమలాకర్ మరియు రాజ్యసభ సభ్యులు వదిరాజు రవిచంద్ర ఇండ్లలలో ఈడి మరియు ఐటీ దాడులులను జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం తీవ్రంగా ఖండిస్తు. జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ జిల్లా మున్నూరు కాపు నాయకులతో కలిసి స్థానిక తహసిల్ చౌరస్తలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏధుగుధలని చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పై విషం చిమ్ముతూ మంత్రి గంగుల కమలాకర్ పై దాడులను ఖండిస్తున్నమన్నారు. ఇలాంటి దాడులకు భయపడకుండ మంత్రి గంగుల కమలాకర్ వీడియో కాల్ ద్వారా ఈడి, ఐటి ఆధికారులు సహకరిస్తూ లాకర్లను ఓపెన్ చేపించి దాడులకు సహకరించడమే మంత్రి నిజాయితీ నిదర్శనమని అన్నారు. మున్నూరు కాపు బిడ్డలు ఎలాంటి ధాడులకైన సవాల్లకైన వెనకాడకుండా సహకరిస్తామని, ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వవంలో తెలంగాణ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల వల్ల కాపు కుల బంధువులంతా సంతోషంగా ఉన్నామని, మున్నూరు కాపు కుల బంధువులంతా ఏక్యమత్యంగాఉంటు ముఖ్యమంత్రి కేసిఆర్ కు తోడుగా ఉంటామని అన్నారు. గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులు గత 32 సంవత్సరాలుగా క్రశర్స్ వ్యాపారం లో ఉన్నారని దినిపై గంగుల కమలాకర్ గారికి ఎలాంటి సంబంధం లేకున్నా మంత్రి ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై మచ్చ వేయాలని చూస్తున్నారని అన్నారు. కక్ష పూరితంగా తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల ఎదుగుదలను ఓర్వలేని దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. తెలంగాణ ప్రజలను నూకలు తినమన్న నరేంద్ర మోడీ ని నూకలు తెలంగాణ రాష్ట్రంలో చెల్లవుఅని అన్నారు. 12వ తేదీన రామగుండంకు వచ్చేముందు తెలంగాణ ప్రజలను నూకలు తినమన్న నరేంద్ర మోడీ తెలంగాణ ప్రజానీకానికి సమాధానం చెప్పాలని అన్నారు. అలాగే ఈనెల 12వ తేదీ రామగుండంకు వచ్చే నిన్ను యావత్ తెలంగాణ మున్నూరు





కాపులం ఎక్కడికక్కడ నిన్ను అడ్డుకుంటామని హెచ్చరించారు. మున్నూరు కాపు సామజిక వర్గం ఇప్పుడిప్పుడే రాజకీయంగా ఎదుగుతున్న క్రమంలో మున్నూరు కాపు కులాన్ని దెబ్బతీసే కుట్ర బీజేపీ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు బాధినేనీ రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాజుకుమర్, రైతు సంఘం అధ్యక్షులు బండారి నరేందర్, బిట్ బజార్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సమిండ్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు కూసరి అనిల్, చుక్క నవీన్, కొలగాని సత్యం, కూతురు రాజేష్ మరియు మున్నూరు కాపు సంఘాల అధ్యక్షులు, మున్నూరు కాపుసంఘం ప్రధాన కార్యదర్శులు, మున్నూరు కాపు నాయకులు, మున్నూరు కాపు పెద్దలు, మున్నూరు కాపు కుల బాంధవులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వృద్ధ దంపతులు ఆత్మహత్య

- కట్టుకున్న బంధం, చావులో కూడా వీడని భంధం

**బుగ్గారం నవంబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో గురువారం వృద్ధ దంపతులు ఆత్మహత్య కు పాల్పడడంతో బుగ్గారం లో విషాధచాయలు నెలకొన్నాయి.



బుగ్గారం గ్రామానికి చెందిన కటుకూరి రాజయ్య (77), కటుకూరి రాజవ్వ (66) అనే ఇద్దరు భార్యాభర్తలు. వీరిద్దరూ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఉన్న ముగ్గురు కొడుకులు - ముగ్గురు కోడళ్లు, ఇద్దరు బిడ్డలు - ఇద్దరు అల్లుండ్లు, మనమలు - మనుమరాండ్లు ఉన్నారు. ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు కూడా లేవు. ఇంత మంది సుఖ సంతోషాలతో ఉన్నప్పటికినీ వారితో సేవ చేయించుకోలేక కలత చెంది చావులో కూడా వీడని భంధంగా భార్యాభర్తలు ఇద్దరూ కలిసి ఆత్మహత్య చేసుకోవడం అందరినీ ఆచ్చర్యానికి గురి చేస్తోంది. బుగ్గారం ఎస్సై తీగల అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అనారోగ్యం సమస్యలతోనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు రాసిన సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుగ్గారంలోని సొంత ఇంటిలో వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకుని చనిపోగా శవపంచనామా నిర్వహించారు. పోస్ట్ మార్టమ్ నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టు మార్టం రిపోర్ట్ వస్తేగాని ఎలా చనిపోయారు అనే విషయం చెప్పలేమని ఎస్సై తీగల అశోక్ వివరించారు. పోస్ట్ మార్టం అనంతరం గురువారం రాత్రి జంట మృత దేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. మృతుల కుటుంబీకులు, బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. బుగ్గారం గ్రామస్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# మినీ టెక్స్ టైల్ పార్క్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జనగామ నవంబర్ 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తెలంగాణ పారిశ్రామిక సంస్థ జోనల్ మేనేజర్, సంతోష్ కుమార్, లతో కలిసి, కొడకండ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేయబోయే మినీ టెక్స్ టైల్ పార్క్ ప్రాంతంలో పర్యటించారు. త్వరలోనే శంకుస్థాపన ఉంటుందని అందుకు సిద్దంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా కోడకండ్ల మండలం కేంద్రంలో ఎస్సి బాలురు వసతి గృహం, దేవరుప్పుల,మండలం పెద్ద మదురు గ్రామంలో యూపిఎస్ పాఠశాలను సందర్శించి తొలి మెట్టు కార్యక్రమలో పిల్లలకు అందుతున్న విద్య బోధనల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేవరుప్పుల మండల కేంద్రం, సీతారాంపురం గ్రామాల్లో ఐకెపి, పిఎసిఎస్సి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, మ్యాచ్చర్ చూసి రైతులకు టోకెన్లు ఇవ్వాలన్నారు. కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని ధాన్యం రవాణా లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి క్రిష్ణ వేణి, ఏడీ సర్వే ల్యాండ్, కొండల్ రెడ్డి, డిఈఓ రాము, ఎస్సి



కార్పొరేషన్ ఈడి వెంకన్న, డిసిఎస్ఓ రోజా రాణీ, డిఎం. సంధ్యా రాణీ, డిసిఓ కిరణ్ కుమార్,తహశీల్దార్లు ఏ.రవిందర్, చంద్ర మోహన్, ఎంపిపి బస్వా సావిత్రీ, సర్పంచ్ పి.మధు, లింగాల రమేశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఎన్నిక

**ఎల్కతుర్తి నవంబర్ 10 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని సిఐటియు కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి పుల్ల అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండలం లోని ఆటో డ్రైవర్స్ ట్రాలీ డ్రైవర్ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై అలాగే వెల్ఫర్ బోర్డు కార్మికుల క్రైమ్ సరిగ్గా అందడం లేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పట్టించు కోవలసిందిగా కోరడం జరిగినది. సిఐటియు మండల నూతన కమిటీ వేయడం జరిగినది. ఎల్కాతుర్తి మండల కన్వీనర్ గా



వీణవంక రమేష్ చారి ఎన్నుకోవడం జరిగినది. కమిటీ సభ్యులుగా గడ్డం కుమారస్వామి రాముల సదానందం తేలు స్వామి సుబ్రహ్మణ్యం, దుంపేటి వీరాచారి, కదారి రమేష్, జంగం సురేష్, ఇల్లందుల కుమారస్వామి, బోయిని వినోద్, పంగ కిరణ్, గుడిశాల రాజు వీరిని ఎన్నుకోవడం జరిగినది.

### ప్రమాదాల నివారణకు...

## ట్రాఫిక్ నిబంధనాల పాటించడమే ఉత్తమ మార్గం

### ట్రాఫిక్ నార్త్ జోన్ ఏసీపీ శంకర్ రాజు

**సికింద్రాబాద్ నవంబర్ 10 (ప్రజామంటలు):** ట్రాఫిక్ నిబంధనాలను పాటించడం అందరి బాధ్యత అని, ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఒక్కటే ఉత్తమ మార్గమమని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నార్త్ జోన్ ఏసీపీ జి.శంకర్ రాజు అన్నారు.



గురువారం పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ డిగ్రీ, పీజీ కాలేజీలో స్టూడెంట్స్ కు ట్రాఫిక్ అవేర్ నెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. ..విద్యార్థులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ , బస్సులో ఫుట్ బోర్డు ప్రయాణం ప్రమాదకరమన్నారు. అలాగే యువత డ్రంకెన్ డ్రైవ్ చేయవద్దని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని కోరారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని బతుకుతారని, వారి ఆశలను అడియాసలను చేయకుండా, వారికి మంచిపేరు తెస్తూ, చక్కటి భవిష్యత్ కోసం కష్టపడాలని కోరారు. రోడ్డు ప్రమాదాలపై రూపొందించిన వీడియో చిత్ర ప్రదర్శన ఆకట్టుకొంది. డ్రగ్స్, మద్యం లాంటి దురాలవాట్లకు బానిసై ఉజ్వల భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్. హేమలత, వైస్ ప్రిన్సిపాల్ అమర్ నాథ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో సిహెచ్ వెంకట జనార్దన్ రావు

**హుజురాబాద్ నవంబర్ 10 (ప్రజా మంటలు):** పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వెంకట జనార్దన్ రావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలల్లో జరుగుతున్న మన ఊరు మనబడి కార్యక్రమం






అభివృద్ధి పనులను పరిశీలించారు. పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం మేజర్ మైనర్ రిపేరింగ్ పనులు టాయిలెట్స్ విత్ రన్నింగ్ వాటర్ పనులు ఎలక్ట్రిసిటీ ఏర్పాట్ల పనులను మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సకాలంలో మన ఊరు మనబడి పనులను పూర్తి చేయాలని త్వరలోనే ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంఈఓ కేతిరి వెంకట నరసింహారెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ అనురాధ, సత్య ప్రసాద్, మునిసిపల్ శాఖ ఈ ఈ సంపత్ రావు, ఏఈ సాంబరాజు, సిఆర్పిలు ఉన్నారు.

## వీరభద్ర స్వామి దేవస్థానంలో అభివృద్ధి కమిటీ ఏర్పాటు

**భీమదేవరపల్లి నవంబర్ 10 (ప్రజామంటలు):** కొత్తకొండ వీరభద్ర దేవస్థానానికి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నూతన అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేశారు. గురువారం దేవస్థానం అభివృద్ధిలో భాగంగా కాలక్షేప మండపము పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్ కుమార్, ఆలయ ఈఓ కిషన్ రావు, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జెడ్పిటిసి వంగ రవీందర్, సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాడిశెట్టి కుమార స్వామి, ఆకుల పద్మిని, ఎల్తూరి ప్రభాకర్, భుక్య



తులస్య, మెట్టు సురేందర్, బైకన ఎల్లయ్య, కొక్కుల ఓదెలు, వలబోజు వెంకన్న, నాగరబోయిన రవి, రంగు రాజయ్య, నాగపురి సతీష్, మటం శ్రీశైలం, మాడిశెట్టి సంపత్, ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు సదానందం, అర్చకులు రాంబాబు, శ్రీకాంత్ రమేష్, వీరభద్రయ్య, శరత్చంద్ర, శివకుమార్ సిబ్బంది రామకృష్ణ రావు, సంజీవ రావు, మల్లారెడ్డి, సందీప్, శ్రీధర్, రాజేందర్, బిక్షపతి, రాజు రాజమౌళి, కడిపికొండ శాలివాహన వంశస్థులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రఫుల్ దేశాయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు.

## ఎక్సో ట్రేడ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరణ

**జనగామ నవంబర్ 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో రఘునాథపల్లి ఫోటోగ్రాఫర్ యూనియన్ మండల



అధ్యక్షులు రాసమల్ల యాక స్వామి ఆధ్వర్యంలో జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ సంతోష్. రఘునాథపల్లి ఎస్సై ఎన్ వీరేందర్ చేతుల మీదుగా ఎక్సో ట్రేడ్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఫోటోగ్రఫీ వృత్తిలో రానున్న రోజుల్లో మంచి ఫోటోగ్రాఫర్ గా గుర్తింపు పొందాలని, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉత్తమ ఫోటోగ్రాఫర్లుగా అవార్డులు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొన్నే సతీష్. జిల్లా ఆర్గనైజర్ రాస మల్ల మల్లేష్. ప్రధాన కార్యదర్శి ముప్పిడి సాంబ. కుటుంబ భరోసా మండల కన్వీనర్ కొయ్యడ రాజు, సలహాదారుడు పిట్టల మహేష్, వంగపల్లి సోమరాజు, సురుగు సాయి, రాజ్ కుమార్, బిర్రు సతీష్, గంపల శ్రీనివాస్, వినోద్ కోర్ర రాజు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాల్లో

## ధాన్యం విక్రయించాలి

**జనగామ నవంబర్ 10 (ప్రజామంటలు):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



వారాల రమేష్ యాదవ్ కోరారు. గురువారం సోమయ్య కుంట తండా లో ఐకెపి ఆధ్వర్యంలో చేసిన కేంద్రంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో రైతులకు ఎలాంటి కష్టాలు రావద్దని పెద్ద పీట వేశారన్నారు బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల పట్ల రైతుల పట్ల కుట్రలు చేస్తుందని ఆయన ఆరోపించారు. రైతులు దళారులను ఆశించకుండా ప్రభుత్వం కొనుగోలు చేసే కేంద్రాల్లోనే ధాన్య విక్రయించి మద్దతు పొందాలన్నారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గూగులోతు రంగమ్మ, ఏటీఎం సారయ్య, కేతవత్ పార్వతి, నరసింహ సర్పంచి గుడి రాంరెడ్డి, ఉప సర్పంచ్ ఈర్య నాయక్, రేస్ కుమార్, సరోజన, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో తనదైన ప్రత్యేక ముద్ర

### రెండవసారి ధర్మకర్తగా ఎన్నిక, అభినందించిన ఎమ్మెల్యే



**భీమదేవరపల్లి నవంబర్ 10 (ప్రజామంటలు):** నేటి రాజకీయాల్లో ఏ నాయకుడు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితులలో ముల్కనూర్ కు చెందిన ఎల్తూరి ప్రభాకర్ తనదైన ప్రత్యేక ముద్ర వేస్తూ తనకు తానే సాటి అన్నట్టు ఎదుగుతున్న నాయకుడు.కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి అభివృద్ధి కమిటీ ధర్మకర్తగా రెండోసారి ఎన్నికైన ఎల్తూరి ప్రభాకర్ కి ఫోన్ చేసి అభినందించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చరవాణిలో మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రాలేకపోయానని, ఆలయ అభివృద్ధికి అందరం కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సూర్య సింగంకు మరో సీక్వెల్

### సింగ-4 కు కథ రెడీ చేస్తున్న దర్శకుడు

తమిళ ప్రేక్షకులతో పాటు తెలుగు ప్రేక్షకులకు కూడా నచ్చిన 'సింగం' సిరీస్ నుండి మరో సినిమా రాబోతుందని సమాచారం. ఈ విషయాన్ని స్వయంగా ఆ సినిమాకు పని చేయబోతున్న టెక్నీషియన్స్ , యూనిట్ సభ్యులు తెలియజేశారు. వారు చెబుతున్న దాని ప్రకారం 'సింగం 4' సినిమా కోసం దర్శకుడు హరి కథను రెడీ చేస్తున్నాడట. సింగం 4 ను కేవలం సౌత్ ఆడియన్స్ కోసం అన్నట్లుగా కాకుండా పాన్ ఇండియా



రేంజ్ లో ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. అద్భుతమైన యాక్షన్ ఎంటర్ టైనర్స్ గా సింగం యొక్క మూడు సినిమా లు కూడా ప్రేక్షకులను ముఖ్యంగా మాస్ ఆడియన్స్ ను అలరించిన విషయం తెల్సిందే. అందుకే నాల్గవ సింగం కోసం ప్రతి ఒక్కరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సూర్య హీరోగా హరి దర్శకత్వంలో వచ్చిన సింగం ను తెలుగు లో కూడా అదే రేంజ్ లో విడుదల చేయడం.. అక్కడ మాదిరిగానే ఇక్కడ కూడా భారీ విజయాలను సొంతం చేసుకోవడం జరిగింది.అక్కడ ఇక్కడ కలిపి అప్పట్లో భారీ వసూళ్లు సొంతం చేసుకున్న సింగం ఇప్పుడు అంతకు మించి అన్నట్లుగా వసూళ్లు నమోదు చేయబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. ప్రస్తుతం హరి వేరే సినిమా తో బిజీగా ఉన్నాడు. అంతే కాకుండా సూర్య కూడా బిజీ బిజీగా సినిమాలు చేస్తూ ఉన్నాడు. కనుక సింగం 4 సినిమా పట్టాలెక్కాలంటే కనీసం ఆరు ఏడు నెలల సమయం పడుతుంది అంటూ తమిళ సినీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. నటుడిగా సూర్య కు సౌత్ తో పాటు ఉత్తర భారతంలో కూడా మంచి గుర్తింపు తెచ్చి పెట్టిన సినిమా సింగం. కనుక ఆ సీక్వెల్ కు సూర్య ఎప్పుడు కూడా సిద్ధంగా ఉంటాడు. కాస్త విభిన్నంగా మాస్ ఆడియన్స్ ను ఆకట్టుకునే విధంగా సింగం 4 ఉంటే చాలు భారీగా వసూళ్లు నమోదు చేసే అవకాశం ఉంది అంటున్నారు.

## ఎంఎల్ఏ విద్యాసాగర్ రావు జన్మదిన వేడుకలు

**మల్లాపూర్ నవంబర్ 10 (ప్రజామంటలు):** గురువారం జన హృదయ నేత కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, నిరంతర విద్య అభివృద్ధి కార్యక్రమాల నేత,బడుగు బలహీన వర్గాల



ఆశాజ్యోతి, అయిన కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల కోరుట్ల నియోజకవర్గం ను అభివృద్ధి బాటలో కొనసాగిస్తూ, నిరంతరం ప్రజలకి సేవ చేసే నాయకులు మన విద్యాసాగర్ రావు. ఎన్నో గొప్ప విద్య కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకి కావలసిన అన్ని సదుపాయాలను అందిస్తూ, ప్రజల మనస్సులో చిరకాలం ఉండే నాయకులు మన విద్యాసాగర్ రావు నిరంతరం ప్రజా శ్రేయస్సుకై పాటుపడే మన ప్రియతమ నాయకులు జన్మదిన వేడుకల్లో భాగంగా మెట్ పల్లి వి ఆర్ కె గార్డెన్స్ లో తన ప్రజలకి తన జన్మదిన వేడుకల సందర్భంగా అందరికి మంచి భోజనాలు ఏర్పాటు చేసిన ఎంతో సంతోషకర విషయం అని జన్మదిన వేడుకల కార్యక్రమం లో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ రమణ, జడ్పి చైర్మన్ దావా వసంత, చైర్మన్ ఎల్లల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రావు, తెలంగాణ టీచర్స్ యూనియన్ టిటియు జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునవత్ రాజు తదితరులు హాజరయ్యారు.

### దళిత బంధు లబ్దిదారులు లాభసాటి

## వ్యాపార యూనిట్స్ ఎంపిక చేసుకోవాలి

● కలెక్టర్ సి.హెచ్.శివలింగయ్య

**జనగామ నవంబర్ 10 (ప్రజామంటలు):** జనగామ కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో దళిత బంధు ప్రత్యేక అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య, మాట్లాడుతూ.... జిల్లాలో మూడు నియోజక వర్గాల లో (185) యూనిట్లు మంజూరు చేయడం జరిగిందనీ అందులో పాలకుర్తి (50) యూనిట్లు, జనగామ (60) యూనిట్లు, స్టేషన్ ఘనపూర్ (75) యూనిట్లు ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. దళిత బంధు పథకం ప్రత్యేక అధికారులు లబ్దిదారులకు లాభసాటి వ్యాపారం (యూనిట్లు) ఎంపిక కోసం ప్రత్యేక కార్యక్రమాలు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించాలన్నారు. లబ్దిదారులు నైపుణ్యం కలిగిన యూనిట్స్ ఎంపిక చేసుకోవాలనీ, ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న వ్యాపార యూనిట్స్ ఎంచుకుంటే నష్ట పోకుండా ఉంటారని, ఎట్టి పరిస్థితుల్లో లబ్దిదారులు నష్టం పోకుండా ఉండేందుకు అవగాహన కల్పించి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్



దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మధు మోహన్, ఎస్సి కార్పొరేషన్ ఈడి డా.వెంకన్న, డిఆర్డిఓ జీ. రాంరెడ్డి, జెడ్పీ సీఈవో వసంత, ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల సంక్షేమ హాస్టళ్లలను

## సందర్శించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

**హుజూరాబాద్ నవంబర్ 10 (ప్రజామంటలు):** గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హుజరాబాద్ నియోజకవర్గంలో ఉన్న గురుకుల సంక్షేమ హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ.... జమ్మికుంట మండలంలో నడుస్తున్న గురుకుల పాఠశాల కళశాల సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనం నడుస్తున్న హాస్టళ్కు నూతన భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని అలాగే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని హాస్టల్ శుభ్రంగా లేకపోవడం వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నీరు కూడా శుభ్రంగా లేదని మంచి నీటిని అందించలని ప్రస్తుతం ఉన్న చలి కాలం సందర్భంగా రగ్గులు బెడ్స్ ఇవ్వాలని కోరారు. గురుకుల సంక్షేమ హాస్టళ్లుకు నుతన భవనాలను నిర్మించాలని గురుకుల పాఠశాల కలశాల హాస్టల్ విద్యార్థుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు నూతన భవనాలను నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రామారపు వెంకటేష్ కోశాధికారి కనకం



సాగర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, విష్ణు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస సాయంత్రం వేళ ధ్వజ స్తంభంపై ఆకాశ దీపం

● అమీర్ పేట హనుమాన్ ఆలయంలో పూజలు

● పాల్గొన్న మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ నవంబర్ 10 (ప్రజామంటలు):** అమీర్ పేట్ హనుమాన్ దేవాలయంలో గురువారం జరిగిన కార్తీక మాస ధ్వజస్థంభ ఆకాశ దీపం ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ వేదపండితులు మాట్లాడుతూ.కార్తీక మాసంలో ఆలయాల ధ్వజస్తంభాలపై ఆకాశ దీపం ప్రతిష్టించడం అనాధిగా వస్తున్న సంప్రదాయమన్నారు. కార్తీక మాసంలో ప్రతి రోజు సాయంత్రం సూర్యాస్తమయ సమయంలో దీపాన్ని ఏర్పాటు చేసి, దానిని ధ్వజస్తంభంపై ప్రతిష్టిస్తామన్నారు. ఇలా చేయడం అందరికి శ్రేష్టం, శుభకరమన్నారు. కార్యక్రమంలో అమీర్ పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.ఎస్.రెడ్డి, అశోక్ చారి, సురేందర్, విజయ్ భాస్కర్, జయచంద్ర రెడ్డి, ఆలయ పండితులు శర్మ, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ కోసం కష్టపడి పని చేయండి

**జనగామ నవంబర్ 10 (ప్రజామంటలు):** టిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ సీనియర్ నాయకులు కుడి శాల సుధాకర్ ను నియమిస్తూ ఉత్తర్వులు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ జారీ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన పార్టీని మరింత బలపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నాయకత్వంలో నియోజవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో ఉందని ఆయన తెలిపారు పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని ఆయన వివరించారు. త్వరలోనే మరిన్ని నామినేటెడ్ పదవులు రానున్నట్లు ఆయన తెలిపారు.





## భారీ బడ్జెట్‌తో శంకర్ ఆర్‌సి 15

### ఖర్చుకు వెనకాడకుండా చిత్రీకరణ

మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా చిత్రీకరణ చకచక జరుగుతోంది. సినిమాను దిల్ రాజు భారీ బ్జడెట్ తో నిర్మిస్తున్న విషయం తెల్సిందే. శంకర్ మొదటి సినిమా అవ్వడంతో పాటు చరణ్ కు ఇది అత్యంత ప్రతిష్టాత్మక సినిమా అవ్వడంతో దిల్ రాజు ఏమాత్రం రాజీ పడకుండా భారీ ఎత్తున ఖర్చు చేసేందుకు సిద్ధం అన్నట్లుగా ఉన్నాడట. ఇప్పటికే వందల కోట్ల బడ్జెట్ ను ఈ సినిమా కోసం దిల్ రాజు ఖర్చు చేశాడు అనే వార్తలు వస్తున్నాయి. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా కోసం ఒక విజువల్ వండర్ అనిపించేలా పాటను చిత్రీకరించబోతున్నారట. ఆ పాట కోసం భారీ ఎత్తున ఖర్చు చేస్తున్నట్లుగా కూడా సమాచారం అందుతోంది. న్యూజిలాండ్ లో ఆ పాటను చిత్రీకరించబోతున్నారట. పాట చిత్రీకరణ కోసం బాలీవుడ్ స్టార్ కొరియోగ్రాఫర్ వర్క్ చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. ధృవ సినిమా లోని నీతోనే.. అనే పాటకు వర్క్ చేసిన బాస్కో మార్టిన్ ఈ పాటకు వర్క్ చేయబోతున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి. అందుకు సంబంధించిన చర్చలు కూడా పూర్తి అయ్యాయి అంటూ వార్తలు వస్తున్నాయి. సినిమాలోని ఆ పాట చాలా ప్రత్యేకంగా ఉంటుందని.. శంకర్ సినిమాల్లో ఒకటి రెండు పాటలు అద్భుతంగా ఉంటాయి. ఈ సినిమాలో ఈ పాట శంకర్ మార్క్ గా ఉంటుందని యూనిట్ సభ్యులు ధీమా ను వ్యక్తం చేస్తున్నారు. ఈ పాట సినిమా స్థాయిని పెంచే విధంగా ఉంటుందని కూడా వారు పేర్కొంటున్నారు. థమన్ స్వరపర్చబోతున్న ఈ పాట కు సంబంధించిన ట్యూన్ ఇప్పటికే రెడీ అయ్యిందనే వార్తలు కూడా వస్తున్నాయి. ఈ సినిమా లో హీరోయిన్‌గా కియారా అద్వానీ నటిస్తున్న విషయం తెల్సిందే. అంజలి కూడా ఈ సినిమా లో కీలక పాత్రలో కనిపించబోతుంది. చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు ఇప్పటికే క్లారిటీ వచ్చింది

## డిసెంబర్‌లో రానున్న హిట్ ది సెకండ్ కేస్

### 'ఉరికే ఉరికే' అనే రొమాంటిక్ సాంగ్ విడుదల

నేచురల్ స్టార్ నాని సమర్పణలో టాలెంటెడ్ యాక్టర్ అడివి శేష్ – మీనాక్షీ చౌదరి జంటగా నటించిన తాజాగా చిత్రం 'హిట్: ది సెకండ్ కేస్'. విడుదలకు సిద్ధమైన ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల విడుదలైన 'హిట్ 2' టీజర్ సినిమాపై అంచనాలు పెంచేసింది. ఈ నేపథ్యంలో తాజాగా 'ఉరికే ఉరికే' అనే రొమాంటిక్ వీడియో సాంగ్ ని రిలీజ్ చేయడం ద్వారా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ ను ప్రారంభించారు. హైదరాబాద్ లోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల – ఓఒఖీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు ÷ఎఔఖీ ÷ఎఏఎఇ÷ు కాలేజీ విద్యార్థుల సమక్షంలో 'హిట్ 2' ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ఇది వరకే ప్రకటించారు. ఇందులో భాగంగా ఈరోజు ఉదయం 'ఉరికే ఉరికే' పాటను లాంచ్ చేసారు. 'రానే వచ్చావా వానై నా కొరకే.. వేచే ఉన్నాలే.. నీతో తెచ్చావా ఏదో మైమరుప.. నువ్వే ఎదురున్నా తడుతూనే పిలిచాలే నిన్నే.. ఎవరంటూ' అంటూ సాగిన ఈ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అడివి శేష్ మరియు మీనాక్షీ చౌదరి మధ్య బ్యూటిఫుల్ కెమిస్ట్రీని ఈ పాటలో చూడొచ్చు. పోలీసాఫీసర్ అయిన శేష్.. మీనాక్షి ప్రేమలో పడిన తర్వాత వారిద్దరి మధ్య రొమాంటిక్ మ్యాజికల్ మూమెంట్స్ ని ఇందులో చూపించారు. ప్రధాన జంట మధ్య బెడ్ రూమ్ సన్నివేశాలను మరియు ఘాడమైన లిప్ లాక్స్ ను అందంగా చిత్రీకరించారు. విజువల్ గానూ ఈ పాట బాగుంది. మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం. శ్రీలేఖ చాలా గ్యాప్ తర్వాత ఓ అందమైన మెలోడీ ట్యూన్ తో వచ్చింది. ట్యూన్ కు తగ్గట్టుగా గీత రచయిత కృష్ణ కాంత్ (కెకె) అర్థవంతమైన సాహిత్యాన్ని అందించారు. మ్యూజిక్ సెన్సేషన్ సిద్ శ్రీరామ్ తన శ్రావ్యమైన గాత్రంతో మరోసారి మ్యాజిక్ చేసాడని చెప్పాలి. శేష్ నటించిన 'మేజర్' సినిమా కోసం 'హృదయమా' పాట పాడిన సిద్.. ఇప్పుడు 'హిట్ 2' లో తన గో÷–డలెన్ వాయిస్ తో మంత్రముగ్దులను చేసాడు. 'ఉరికే ఉరికే' సాంగ్ ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ గా నిలిచి ప్రస్తుతం సోషల్ మీడియా మాధ్యమాలలో ట్రెండ్ అవుతోంది. ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ లో వైలెన్స్ తో పాటుగా రొమాన్స్ కూడా ఉంటుందని హింట్ ఇచ్చింది. ఇది రాబోయే ప్రమోషనల్ కంటెంట్ మీద ఆసక్తిని రెట్టింపు చేసింది. 'హిట్ 2: ది సెకండ్ కేస్' చిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. ఇది ఆయన దర్శకత్వంలో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన 'హిట్: ది ఫస్ట్ కేస్' చిత్రానికి సీక్వెల్. వాల్ పోస్టర్ సినిమా పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. ఇందులో అడివి శేష్ కృష్ణ దేవ్ అలియాస్ ఐఆ అనే కూల్ కాప్ గా కనిపించనున్నారు. పోసాని కృష్ణ మురళి – తనికెళ్ల భరణి – శ్రీకాంత్ మాగంటి మరియు కోమలీ ప్రసాద్ ఇతర పాత్రలు పోషించారు. జాన్ స్టీవర్ట్ ఎడూరి ఈ సినిమాకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చగా.. ఎస్ మణికందన్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు. గ్యారీ బీహెచ్ ఎడిటింగ్ వర్క్ చేశారు. 'హిట్ 2' చిత్రాన్ని 2022 డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నాయి.

## షూటింగ్ సూర్య జంటకు బిర్యానీ రుచి

### నటుడు మమ్ముట్టి ఉదారత

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టీ తాను ఏ సినిమా షూటింగ్ లో పాల్గొన్నా కూడా చిత్ర యూనిట్ సభ్యుల్లో దాదాపు అందరికి కూడా లంచ్ ను స్వయంగా ఏర్పాటు చేయిస్తూ ఉంటాడు. తాజాగా ఆయన నటిస్తున్న ఒక సినిమా షూటింగ్ సెట్ కు వచ్చిన స్టార్ కపుల్ సూర్య జ్యోతికలకు కూడా తన బిర్యానీ రుచి చూపించాడు. మ్ముట్టీ ప్రస్తుతం కాథల్ : ది కోర్ అనే సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులంలో షూటింగ్ జరుగుతుంది. ఆ షూటింగ్ కార్యక్రమాలు జరుగుతున్న సమయంలోనే సెట్స్ కి తమిళ స్టార్ హీరో సూర్య మరియు ఆయన భార్య జ్యోతికలు వెళ్లారు. అనుకోకుండా వచ్చిన గెస్ట్ లకు మలయాళ మెగాస్టార్ తన సాంప్రదాయ పద్ధతిని కంటిన్యూ చేశాడు. స్వయంగా తన చేతితో వండిన బిర్యానీ ని సూర్య మరియు జ్యోతికలకు వడ్డింపజేసినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం మమ్ముట్టీ ఫ్యాన్స్ అందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. పెద్ద ఎత్తున మమ్ముటీ ఫ్యాన్స్ తో పాటు సూర్య అభిమానులు ఈ వీడియోను షేర్ చేసుకుంటున్నారు. సూర్య మరియు జ్యోతిక లు ఎందుకు కాథల్ : ది కోర్ సినిమా సెట్స్ కు వెళ్లారు అనే విషయంలో అటు కేరళ మీడియా కానీ ఇటు తమిళ మీడియా కానీ క్లారిటీ ఇవ్వడం లేదు. ఏం జరుగుతుందో అనే విషయం తెలియాలంటే మరి కొన్ని రోజులు వెయిట్ చేయాలి. ఇక సూర్య తో పాటు జ్యోతిక కూడా వరుసగా సినిమాలు చేస్తూ ఉంది. ఇటీవలే జాతీయ అవార్డులను వీరిద్దరు దక్కించుకున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com